RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు      చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు      చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 46 పేజీలు: 08 గురువారం 31 జులై2025




# జననేతకు జన్మదిన శుభాకాంక్షలు

కుందే సురేష్ అన్న గారికి జన్మదిన శుభాకాంక్షలు

మహేశ్వరం మండల్ బీజేవైఎం జనరల్ సెక్రెటరీ

ఎల్లప్పుడూ ప్రజల్లో మమేకమై ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని ప్రజల్లో ఉంటున్న సురేష్ అన్న గారికి ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు

పెద్దపులి నాగారం గ్రామంలో సర్పంచ్ బరిలో ఉంటానని జన్మదిన సందర్భంగా తెలియజేయడం జరిగింది









RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 31 జులై2025

# పెట్టుబడులతో రండి..

## అవకాశాలు అందుకోండి



ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయని, వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు  నాయుడు సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు.సింగపూర్ పర్యటన చివరి రోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు

# ఫిరాయింపుల కేసు నేడు తీర్పు



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో గురువారంసుప్రీంకోర్టు తుది తీర్పు వెలువరించనుంది. బీఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే.ఎమ్మెల్యేల అనర్హతపై (జులై 31) తుది తీర్పును వెలువరించనుంది.

# సునామీ హెచ్చరికలు



ప్రజా గొంతుక డెస్క్ రష్యా సమీప పసిఫిక్ మహాసముద్రగర్భంలో జనించిన ప్రళయ భీకర సునామీ రెప్పపాటులో ఆ సముద్ర తీర దేశాలను చివురుటాకులా వణికించింది. సముద్రగర్భ భూకంపం ధాటికి ఉద్భవించిన రాకాసి అలలు క్రూరంగా తీరపట్టణాలపై విరుచుకుపడ్డాయి. రిక్టర్‌స్కేల్‌పై 8.8 తీవ్రతతో మొదలైన భూ ప్రకంపనలు తీర దేశాల్లోని కోట్లాది మంది ప్రజలను ప్రాణభయంతో పరుగులు పెట్టించాయి.భవనాలు పేకమేడల్లా కూలుతాయన్న భయంతో ఇప్పటికే లక్షలాది మంది తీరప్రాంత వాసులు సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు.



# ఆగస్టు 1 నుంచి 'నో హెల్మెట్ నో పెట్రోల్

ప్రజా గొంతుక డెస్క్ మధ్యప్రదేశ్‌లో ఇప్పుడు కొత్త రూల్ అమలులోకి వచ్చింది. రాజధాని ఇండోర్ జిల్లాలో ఆగస్టు 1 నుంచి హెల్మెట్ లేకపోతే పెట్రోల్ ఇచ్చేది లేదనే విధానం అమలులోకి రానుంది.దీంతో ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేందుకు ఇది పనిచేస్తుందని అంటున్నారు అధికారులు. ఈ విధంగా హెల్మెట్ లేని వారికి ఇంధనం నింపేందుకు అనుమతి నిరాకరిస్తూ కొత్త రూల్ తీసుకొచ్చారు.  జిల్లా వ్యాప్తంగా ఈ రూల్ అమలులోకి రానుంది.

# సీఎం  తో మీనాక్షి భేటీ

ప్రజా గొంతుక డెస్క్  టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్.. బుధవారం సీఎం రేవంత్ రెడ్డితో ఆయన నివాసంలో భేటీ అయ్యారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం సహా బీసీ రిజర్వేషన్ల విషయంలో అనుసరించాల్సిన వ్యూహాలపై వారు చర్చించారు. వీటితో పాటు అతి త్వరలో తాను చేయనున్న పాదయాత్ర గురించి కూడా మీనాక్షి నటరాజన్ చర్చించారు. ఏయే నియోజకవర్గాల్లో పాదయాత్ర చేయాలి వంటి విషయాలను సీఎం రేవంత్‌తో ఆమె చర్చించారు. పార్టీ బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో పాదయాత్ర చేయడం ద్వారా లాభం ఉండే అవకాశం ఉందని వారు భావించినట్లు సమాచారం. గంటన్నరపాటు జరిగిన ఈ సమావేశంలో పలు కీలక విషయాలు చర్చించారు.






# కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణను వెట్టి చాకిరి విముక్తి రాష్ట్రంగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించిన కార్మికులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తుందని, ఆర్థిక సహకారం కూడా అందిస్తుందని ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికి ఏటా కేటాయిస్తున్న 3,500 ఇందిరమ్మ ఇళ్లలో వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరుతానని మంత్రి వివేక్ పేర్కొన్నారు.



# పాకిస్థాన్‌కు చుక్క నీరు కూడా వదలం

ప్రజా గొంతుక డెస్క్ రక్తం,నీరు కలిసి ప్రవహించవని, ఉగ్రవాదానికి పాకిస్థాన్ తన మద్దతు నిలిపివేసేంత వరకు సింధు జల ఒప్పందాన్ని నిలిపివేస్తామని బుధవారం రాజ్యసభలో కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మరోసారి స్పష్టం చేశారు.సింధూ జల ఒప్పందం అనేక విధాలుగా చాలా ప్రత్యేకమైన ఒప్పందం. ఒక దేశం తన ప్రధాన నదులను ఆ నదిపై హక్కులు లేకుండా మరొక దేశానికి ప్రవహించడానికి అనుమతించిన ఒప్పందం ప్రపంచంలో ఏదీ లేదు. కాబట్టి ఇది ఒక అసాధారణ ఒప్పందం, మనం దానిని నిలిపివేసినప్పుడు, ఈ సంఘటన చరిత్రను గుర్తుచేసుకోవడం చాలా ముఖ్యం.



RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## పడకేసిన పరిపాలనబి తొండల గోపారం గ్రామపంచాయతీ

మందా సైదులు సిపిఎం మధిర మండల కార్యదర్శి..., ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలంలో గ్రామపంచాయతీ పరిపాలన పడకేసింది అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు అన్నారు. మండలంలోని తొండల గోపారం గ్రామపంచాయతీ పరిధిలో తొర్లపాడు గ్రామం నందు దళిత కాలనీలో బోర్లు రిపేర్ అయి కాలం గడుస్తుంది తప్ప రిపేర్ చేసే వాళ్ళు కరువయ్యారు స్థానికులు వాపోతున్నారు. అధికారులకు అధికార పార్టీ నాయకులకు మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడు కరువయ్యారని అన్నారు. త్వరలో బోర్లు రిపేర్ చేస్తామని చెప్తున్నారు తప్ప చేయటం లేదని నీళ్లు రాని సందర్భంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. గ్రామంలో మొరుగునీరు పారిశుధ్యం పడకేసింది దోమల మయంగా తమ కాలనీ ఉందని సిపిఎం నాయకులకు గ్రామస్తులు తెలియజేశారు. గ్రామంలో దోమల మందు బ్లీచింగ్ చల్లడం లేదని అన్నారు. గ్రామ పరిపాలన అస్తవ్య స్తంగా మారిందని గ్రామస్తులు తెలియజేశారు. అధికారులు వెంటనే స్పందించి రిపేర్ లో ఉన్న బోర్లను వెంటనే రిపేర్ చేయాలని గ్రామంలో బ్లీచింగ్ దోమల మందు స్ప్రే చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య గ్రామస్తులుఐలపోవు కాటయ్య ఎల్లయ్య మద్దాల ఏబు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు వరం

అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు.డిసిసి ఉపాధ్యక్షులు బొలసని భీంరెడ్డి.

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రం హరిజన వాడలో డిసిసి అధ్యక్షులు,పరిగి శాసనసభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం ఇందిరమ్మ ఇల్లు కొమ్ము శ్రీనివాస్ నూతన ఇంటి నిర్మాణానికి డిసిసి ఉపాధ్యక్షులు బొలసని భీంరెడ్డి,సుంకిరెడ్డి కృష్ణారెడ్డి ఇందిరమ్మ కమిటీ మెంబర్ ముగ్గు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాతకమైన ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు అందించడంలో ప్రభుత్వం ముఖ్యపాత్ర వహిస్తుందని సంతోషం వ్యక్తపరిచినారు.తర్వాత కొమ్ము శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయ్యి నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవటం సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వానికి,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాజీ ఎంపీటీసీ చెలిమిళ్ళ ఆనందం,మార్కెట్ మాజీ చైర్మన్ తుప్పలి వెంకటేశం, డైరెక్టర్ నాగని ఎల్లయ్య,తమ్మలి రామచంద్రయ్య,అయ్యలగారి కృష్ణయ్య,కర్రె విష్ణు నారాయణ,ఘంటసాల పెంటయ్య, పోతగల బాలకృష్ణ,శ్రీనివాస్, వెంకటయ్య,వెంకటయ్య,నరహరి,మురళి,మల్లేష్,నర్సింలు, నర్సింలు,వెంకటయ్య, నర్సిములు,రాహుల్,బాలయ్య,మైబు, కుటుంబ సభ్యులు లక్ష్మీ,భూదేవి, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లకు నిధులు కేంద్రమే గొప్పలు చెప్పుకుంటున్నది మాత్రం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం:

ప్రజా గొంతుక జూలై 30 డివిజన్ రిపోర్టర్ సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేద ప్రజలను మభ్యపెట్టే విధంగా ప్రచారం చేస్తూ, అసలు నిధులు ఇచ్చేది ఎవరో ఖచ్చితంగా తెలియజేయకుండా ప్రజలను దారి తప్పిస్తున్నట్లు బీజేపీ దేవరకొండ మండల కార్యదర్శి కడ్తాల బాలస్వామి ఆరోపించారు. “ఇందిరమ్మ పథకం కోసం ఆర్థికంగా సహాయం చేయేది కేంద్ర ప్రభుత్వం. కానీ ప్రస్తుతం తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు తనవేనన్నట్టు ప్రజల ముందుగా గొప్పలు చెప్పుకుంటోంది. ఇది సత్యానికి పూర్తిగా విరుద్ధం,” అని ఆయన తెలిపారు.కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రాముఖ్యతనిచ్చే విధంగా, భారీగా నిధులు విడుదల చేస్తుంటే %-% రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను తమ పేరు మీద మార్కెటింగ్ చేసుకోవడం సరికాదని ఆయన మండిపడ్డారు.డిమాండ్‌లు:రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా నిధుల వివరాలు బయటపెట్టాలికేంద్ర నిధులతో నిర్మించిన ఇండ్లపై కేంద్రానికీ క్రెడిట్ ఇవ్వాలిపేద ప్రజలను మభ్యపెట్టే తప్పుడు ప్రచారాన్ని ఆపాలి“ప్రజలకు నిజం తెలియాలి. ఎవరు వాస్తవంగా సేవ చేస్తున్నారో తెలుస్తే, మభ్యపెట్టే కుట్రలు నిలవవు” అని హెచ్చరించారు

# రాష్ట్రంలో బీసీ సాంస్కృతిక ఉద్యమం బలోపేతం

హైదరాబాద్ జులై 30 ( ప్రజా గొంతుక )

బీసీ కల్చరల్ ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక రాష్ట్ర అధ్యక్షులుగా వరంగల్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా దరువు అంజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కోదారి శ్రీను ఎన్నిక బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి ప్రపంచ చరిత్రలో సాంస్కృతిక ఉద్యమం లేకుండా ఏ ఉద్యమం విజయవంతం కాలేదని, నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి నేటి తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం వరకు కవులు కళాకారులు రచయితలు సాంస్కృతిక సేనగా ఏర్పడి ఉద్యమిస్తేనే ఉద్యమాలు విజయం సాధించాయని, ఇప్పుడు తెలంగాణలో జరిగే బీసీల రాజకీయ పోరాటానికి సాంస్కృతిక ఉద్యమం తోడు అయితే ఇక వచ్చేది బీసీల రాజ్యమేనని ఇది ఎవరు ఆపలేరని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కవులు కళాకారులు తరలివచ్చి బిసి కల్చరల్ ఫోరం వేదికను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జాజుల శ్రీనివాస్ గౌడ్ తో పాటు మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరావత్ అనిల్, మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... ఇప్పటివరకు రాష్ట్రంలోని బీసీ కళాకారులు కవులు సామాజిక దోపిడీ అసమాన తలపై, అలాగే ప్రాంతీయ వివక్ష పై తమ కలం ద్వారా, గలం ద్వారా పోరాడారని దీనితో తెలంగాణలో సామాజిక రాజకీయ చైతన్యంతో పాటు ప్రత్యేక రాష్ట్ర సాధన కూడా జరిగిందని, ఇప్పుడు తెలంగాణలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై, అలాగే బీసీలకు రాజకీయ అధికారం కి కవులు కళాకారులు తమ కళాలను గలాలను ఓటు ఓటు చైతన్యంతో బీసీలను రాజకీయ చైతన్యంగా మార్చి రేపటి బీసీల రాజకీయ అధికారానికి బాటలు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ కవులు కళాకారులు అంతా ఏకధాటిగా ముందుకు వచ్చి పార్టీ జెండాలను, ఎజెండాలను పక్కకు పెట్టి బీసీల భావజాల వ్యాప్తినీ పల్లె పల్లెకు తీసుకెళ్లి బీసీ ఉద్యమ చరిత్రను తిరగరాయాలని, బీసీల రాజకీయ పోరాటంలో కోట్లాదిమందిని భాగస్వామ్యం చేయాలని కళాకారులకు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మైనింగ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరావత్ అనిల్ కుమార్ మాట్లాడుతూ బీసీ కళాకారులు ఏకం కావడం చాలా అభినందనీయమని, దేశ వ్యాప్తంగా కూడా బీసీల వాణి బలంగా వినపడుతున్న ఈ క్రమంలో దీనికి తోడు బీసీ కళాకారులు ఒక్కటే తమ రచనల ద్వారా పాటల ద్వారా ధూంధాంల ద్వారా బీసీల రాజకీయ చైతన్యాన్ని రగిలించాలని ఆయన పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా కాకుండా ఒక బీసీ బిడ్డగా ఈ సమావేశానికి హాజరయ్యానని బీసీల ఐక్యత కోసం కళాకారులు కృషి చేస్తే వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, దేశంలో రాష్ట్రంలో బీసీలకు మంచి రోజులు రానున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు బీసీల ఐక్యతకు తనవంతుగా కృషి చేస్తూ బీసీ రిజర్వేషన్ల ఆమోదానికి రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. బీసీ కల్చరల్ ఫోరం నూతన కార్యవర్గం ను ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు రాష్ట్ర అధ్యక్షులుగా వరంగల్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా దరువు అంజన్న, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా కోదారి శ్రీను, ఉపాధ్యక్షులుగా అభినయ శ్రీనివాస్,అంబటి వెంకన్న,కోశాధికారిగా బీసీ రామలింగం,సంయుక్త కార్యదర్శులుగా మల్లిక్ తేజ,బుర్ర సతీష్,ప్రకాష్,ప్రచార కార్యదర్శిలుగా..పొద్దు పోడుపు శంకర్, రాచకొండ రమేష్, రాచకొండ రంగన్న,సాంస్కృతిక కార్యదర్శిలుగావడ్లకొండ అనిల్,జడల రమేష్,జీ వై కృష్ణ సహాయ కార్యదర్శిలుగా మధుప్రియ,మామిళ్ళ మౌనిక,పరకాల అజయ్,సిద్దిపేట శ్రీనివాస్,ఐల నరసింహ స్వామి,సలహా దారులుగా మోహన్ బైరాగి,ఐలా నరసింహ చారి,సిద్దిపేట శ్రీనివాస్,ఒగ్గు రవి,జనగామ సోమేశ్వర్,చారీ,యోచన,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ నక్క శ్రీకాంత్,రాంసాగర్ లక్ష్మణ్,ముకుంద,పద్మావతి,సాంస్కృతిక కార్యదర్శిలుగా స్వామి దప్పు,సంబరాల బాలు,కందుకూరి బ్రహ్మ చారి,ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, శేఖర్ సగర, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, విక్రమ్ గౌడ్, శ్యాం కుర్మా, తారకేశ్వరి, సుజాత, తదితరులు పాల్గొన్నారు









## మహాదేవపురంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



కుత్బుల్లాపూర్ జులై 30 ( ప్రజా గొంతుక ) తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని మహాదేవపురంలో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసారు.ఈ ప్రారంభోత్సవానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సత్యం శ్రీరంగం ల చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు డా.అవిజె జేమ్స్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల కృష్ణ, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, ఎండి లాయక్, సోమన్న శ్రీధర్ రెడ్డి,ఎండీ జాకీర్, సంతోష్ ముదిరాజ్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## పీరంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా జంబు భీమయ్య



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పీరంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నూతన అధ్యక్షులుగా జంబు భీమయ్యను ఏకగ్రీవంగా డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి,ఆంజనేయులు మార్కెట్ కమిటీ చైర్మన్,కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపిటిసి ఆనందం, కుల్కచర్ల మండల జేఏసీ నాయకులు సత్యనారాయణ సమక్షంలో ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికీ ప్రత్యేకంగా స్థానం ఉంటుందని అన్నారు.నూతన గ్రామ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతకాయల శ్రీనివాస్,రెండవ వర్కింగ్ ప్రెసిడెంట్ సంధికొడుకు నాగరాజు,జనరల్ సెక్రెటరీ జీడి శ్రీనివాస్,కోశాధికారి సీనియర్ నాయకులు నంచలరావు, మొగిలయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జంగయ్య,పీరంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బక్కని రాములు,జి.రమేష్,నక్క నరసింహులు,మార్కెట్ డైరెక్టర్ భరత్ రెడ్డి,చింతకాయల చిన్న అనంతయ్య,మాజీ వార్డ్ మెంబర్ మోత్కూరు వెంకయ్య,సైదుపల్లి వెంకటయ్య,బక్కని ఆనంద్,బూత్ కమిటీ సభ్యులు బక్కని శ్రీనివాస్,బక్కని వెంకటయ్య,సంధి కొడుకు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ ఆత్మీయులు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## తాటిపల్లి లో వృద్ధురాలి పై దాడి చేసిన కోతులు

ప్రజా గొంతుక/మల్యాల మండలం తాటిపల్లి గ్రామంలో బుధవారం వృద్ధురాలు పై కోతులు ఉదయం ఇంటి ముందు బ్రష్ చేసుకుంటూ కూర్చుని ఉన్న వృద్ధురాలపై అకస్మాత్తుగా దాడి చేసి కన్ను పై భాగంలో తీవ్రంగా గాయపర్చాయి.ఈ దాడిలో తీవ్ర రక్త స్రావం కావడంతో అపస్మారక స్థితికి చేరుకున్న వృద్ధురాలిని వెంటనే కుటుంబ సభ్యులు మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించినట్లు తెలిపారు. కాగా గ్రామ ప్రజలపై తీవ్రంగా కోతులు దాడులు చేస్తూ వీరంగం సృష్టిస్తున్నయని ప్రజలు వాపోతున్నారు.



4

RNI:TGTEL/25/A1032

ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

గురువారం 31 జులై2025



## కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన.. నాయకులు

ప్రజా గొంతుక/మల్యాల స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సన్నహక సమావేశంలో భాగంగా బుధవారం మల్యాల మండలంలోని గుడి పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు .ఈ కార్యక్రమంలో మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి గారు, బత్తిని శ్రీనివాస్, దారం ఆదిరెడ్డి, గొట్టే హనుమాన్లు, గడి అనిల్, ఇట్టి రెడ్డి అంజిరెడ్డి, మల్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, కటకం వినయ్, కోరేపు వెంకటేష్, కొట్టపెల్లి బాబు,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాగులపేట సంజీవ్, మరాఠీ కమలాకర్ ,సల్మాన్, గొట్టే నరేష్, నరేందర్, మేడిపల్లి ఆంజనేయులు, శ్రీకాంత్, చీపిరిశెట్టి గంగాధర్ మరియు గుడి పేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మరియు బత్తిని శ్రీనివాస్ గౌడ్,మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా అధికార పార్టీ అన్ని సీట్లు గెలవబోతోంది ఎమ్మెల్యే అన్ని రకాల సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంటున్నారని తెలిపారు.

## రామకృష్ణాపురం రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండల పరిధిలోని తూరుబాక నుంచి రామకృష్ణాపురం మీదుగా వైట్ నాగారం, బండారిగూడెం గ్రామాలకు వెళ్లే రహదారికి మరమ్మతులు చేపట్టాలని సిపిఎం నాయకులు మల్లారెడ్డి, బొల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. తూరుబాక సిపిఎం శాఖ కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలోని పలు సమస్యలపై సిపిఎం నాయకులు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై సిపిఎం నాయకులు మల్లారెడ్డి,బొల్లి సత్యనారాయణ లు మాట్లాడుతూ తూరుబాక నుంచి రామకృష్ణాపురం మీదగా వైట్ నాగారం బండారి గూడెం వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని వెంటనే మర్మత్తులు చేపించాలని, రోడ్డుమీద బురద పేరుకుపోవడంతో వర్షం పడగానే రొచ్చు రొచ్చు అవుతుందని, బైక్స్ స్కిడ్ అయ్యి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. అదేవిధంగా రామకృష్ణాపురంలో త్రాగునీటి సమస్య ఉందని మిషన్ భగీరథ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. గ్రామంలో కొంత ప్రాంతం నీరొచ్చి కొంత ప్రాంతం నీరు రాకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. రోడ్డు నుంచి వంద రెండు వందల మీటర్లు దూరం ఉన్నా పైపులైన్ వేయకుండా డైరెక్ట్ కలెక్షన్స్ ఇచ్చేసారని వారు విమర్శించారు. తూరుబాక పంచాయతీలోని సమస్యలపై అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అంబటి శ్రీనివాసరెడ్డి, పడిగపాటి భాస్కర్ రెడ్డి, గుత్తుల సుబ్బారావు, గుండి రాజు కుమ్మరి కుంట సాంబశివరావు, బిల్లా ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



## డబల్ బెడ్ రూమ్ బాధితులకు న్యాయం చేయించండి

సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ కుత్బుల్లాపూర్ జులై 30 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పిస్తానని చెప్పి ప్రజల వద్ద లక్షల రూపాయలు వసూలు చేసి మోసం చేసిన శ్రీధర్ ముదిరాజ్ వద్ద నుండి మోసపోయిన బాధితులకు న్యాయం చేయించాలని నేడు సిపిఐ నాయకులు జీడిమెట్ల పోలీస్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ ను బాధితులతో కలిసి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని గత ప్రభుత్వ హాయంలో కొంతమంది ప్రభుత్వ ప్రజాప్రతినిధుల సంబంధాలను చూపి డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పిస్తానని చెప్పి అమాయక ప్రజల వద్ద నుండి లక్షల రూపాయలను వసూలు చేయడం నేడు అది నకిలీగా తెలియడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కావున ఈ వ్యవహారం వెనకాల ఉన్న వారందరినీ పట్టుకొని చట్ట ప్రకారం మోసపోయిన బాధితులకు సహాయం చేయాలని, వారికి న్యాయం జరిగేవరకు సిపిఐ మద్దతుగా ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా సిఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ.... బాధితులకు చట్ట ప్రకారంగా న్యాయం జరిగేలా చూస్తానని, ఇంకెవరైనా బాధితులు ఉంటే నిర్భయంగా ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యేసు రత్నం, సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి, ఏఐటీయూసీ అధ్యక్షులు హరినాథ్ రావు, సిపిఐ నాయకులు మధు, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ జరుగుతుంది.పేదవారి సొంతింటి కలను నెరవేరుస్తున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి.కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో అంగడి బజార్ 13వ వార్డ్ లో బైరం సోనీ,లక్ష్మమ్మ నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ డిసిసి అధ్యక్షులు,పరిగి శాసనసభ్యులు డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారంగా డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మార్కెట్ చైర్మన్ బిఎస్.ఆంజనేయులు, ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్,మాజీ ఎంపీటీసీ ఆనందం స్థానిక కాంగ్రెస్ నాయకులుతో కలిసి నిరుపేదలైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేసి ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారి సొంతింటి కలను నెరవేరుస్తున్న రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంకు అదేవిధంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ఋణపడి ఉంటామని నిరుపేద కుటుంబాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,మాజీ వార్డ్ మెంబర్ మోత్కూర్ వెంకటేష్,డైరెక్టర్ టీ.రాంచెంద్రయ్య,మార్కెట్ డైరెక్టర్లు నాగని ఎల్లయ్య,భరత్ రెడ్డి,బైరం కృష్ణయ్య,పోతగళ్ళ బాలకృష్ణ,లొడ్డ గోపాల్,కళ్యాణ్,మురళి,దోషి బీమమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## కర్క నాగరాజును అభినందించిన తెలంగాణ సాంస్కృతిక చైర్మన్డాక్టర్గుమ్మడి వెన్నెల



కుత్బుల్లాపూర్ జులై 20 ( ప్రజా గొంతుక ) ఇటీవల అనెలిప్ గ్రూప్ నుండి సోషల్ సర్వీస్ కేటగిరీ లో కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట్ కు చెందిన కర్క నాగరాజు బ్రాండ్ ఆఫ్ ఇండియా 2025 అవార్డు అందుకున్న సందర్భంగా వారు బుధవారం తెలంగాణ సాంస్కృతిక చైర్మన్ డాక్టర్ గుమ్మడి వెన్నెలను మర్యాద పూర్వకంగా ఆఫీస్ లో కలిసారు. అనంతరం డాక్టర్ గుమ్మడి వెన్నెల మాట్లాడుతూ.... దేశ వ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన పలువురు ప్రముఖులకు అవార్డు అందజేయగా కార్మిక నాయకులు, పిజెఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు, గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం అధ్యక్షులు కర్క నాగరాజు కు బ్రాండ్ ఆఫ్ ఇండియా అవార్డు రావటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తను చేసిన సామాజిక సేవలను గుర్తించి తెలంగాణా రాష్ట్రం నుంచి అవార్డుకు ఎంపిక కావడం ఎంతో అభినందనీయం అని వారు తెలిపారు. పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంకా అనేక సేవ కార్యక్రమాలు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.తను చేసిన సేవలకు తగిన గుర్తింపు అవార్డు రూపంలో వచ్చిందని ముందు ముందు అనేక అవార్డులు తెచ్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం రాష్ట్ర అధ్యక్షులు వినయ్ కుమార్, కోశాధికారి బాపనపల్లి ప్రమోద్ కుమార్, కార్యదర్శి ప్రభుదాస్, అప్పలరాజు,గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు శాతారీ వినయకుమార్, ఖైరతాబాద్ అధ్యక్షులు సునీల్ కుమార్,కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## నాగర్కర్నూల్ జిల్లాలో పిడి, పిఈటి అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్కర్నూల్ :- నాగర్కర్నూల్ జిల్లాలో బుధవారం రోజు తెలంగాణ పిడి, పిఈటి అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించబడింది. మున్నూరు కాపు ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఈ సమావేశానికి జిల్లాలోని అనేక పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నిక చేశారు. జిల్లా అధ్యక్షుడిగా ఎస్. నిరంజన్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సామ రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్గా ఎం. పాండు, మహిళా అధ్యక్షురాలిగా స్వరూప, మహిళా ప్రధాన కార్యదర్శిగా అరుణ లు ఎన్నుకోబడ్డారు. అలాగే జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా పురం చందు, కోశాధికారిగా కేతావత్ నరేందర్ బాధ్యతలు స్వీకరించారు. నూతన బాడీ ఎన్నికల అనంతరం వారు జిల్లా విద్యాధికారి ఏ. రమేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలసి, పాఠశాల స్థాయిలో వ్యాయామ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సహకారం కోరారు.ఈ సమావేశానికి రాష్ట్ర స్థాయి నుండి అసోసియేషన్ అధ్యక్షుడు నిరంజన్, ప్రధాన కార్యదర్శి సాబీర్, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ గౌడ్, ఎలక్షన్ అధికారి తదితరులు హాజరయ్యారు. వారు తమ సంఘం ఎప్పటికప్పుడు వ్యాయామ ఉపాధ్యాయుల పక్షాన నిలబడి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మల్లయ్య, నాగేశ్వర్, జగన్, వెంకటేష్, సూర్యనారాయణ, రమేష్, వెంకటయ్య, సత్యనారాయణ, సరోజ, అనిత, లక్ష్మి, సంధ్యారాణి, భారతి, వెన్నెల, అశోక్, విజయ్ కుమార్, సుభాషిని, ప్రకాష్, పద్మ, మల్లేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సేవలాల్ యువసేన తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బానోత్ ప్రతాప్ నాయక్ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ కేంద్రంలో జరిగిన సేవలాల్ సేన రాష్ట్ర స్థాయి సమావేశం నందు జగ్గుతండ గ్రామం పాల్వంచ మండలంకు చెందిన బానోత్ ప్రతాప్ నాయక్ ని సేవాలాల్ యువసేన తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సేవలాల్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భానోత్ హుస్సేన్ నాయక్ నియామక పత్రాన్ని అందజేసి,సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడవాలని,గిరిజన చట్టాలపై అవగాహన కల్పించి నిత్యం గిరిజన ప్రజల మధ్య ఉండి గిరిజన జాతి కోసం పోరాటం చేయాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం నందు రాష్ట్ర స్థాయి నాయకులు విద్యార్థి సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంగోత్ నగేష్, ధర్మ జాగరణ రాష్ట్ర అధ్యక్షులు మంగ్త్ మహారాజ్,జిల్లా అధ్యక్షులు శివ నాయక్,మండల అధ్యక్షులు పరమేష్ నాయక్ మరియు జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.




## అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తాం




ప్రజల వద్దకే సంక్షేమాన్ని తీసుకెళ్తున్నాం %-% మల్ రెడ్డిఇబ్రహీంపట్నం, జూలై 30:ప్రజా గొంతుక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేసి, ప్రభుత్వ సంక్షేమాన్ని నేరుగా ప్రజల వద్దకే చేర్చేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఉదయం ఇబ్రహీంపట్నం శాస్త్ర గార్డెన్స్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 18 నెలలలోనే నెరవేర్చామని తెలిపారు.ఇబ్రహీంపట్నం మండలం, మున్సిపాలిటీ, అదిబట్ల మున్సిపాలిటీల పరిధిలోని లబ్ధిదారులకు రేషన్ కార్డుల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే మల్ రెడ్డి స్వయంగా అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, గత ప్రభుత్వం పదేళ్లు పాలించి రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వక ప్రజలను మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట వేసిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు చిలుక మధుసూదన్ రెడ్డి, కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంఖాల కరుణాకర్, ఎంఆర్వో సునీత, మున్సిపల్ కమిషనర్లు సత్యనారాయణ రెడ్డి, బాలకృష్ణ, ఆయా గ్రామాల కార్యదర్శులు, వార్డు అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన..

ఆవుల రాజీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ప్రజా గొంతుక//హత్నూర జులై30//హత్నూర మండలం కాసాల గ్రామ శివారులోని రాయి గోట్ చింతల్ వీర హనుమాన్ దేవాలయం దగ్గర అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించ తలపెట్టిన అయ్యప్ప స్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజీ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. ఆలయం నిర్మించాలానే ఆలోచన చాలా మంచి శుభ పరిణామం అన్నారు.అయ్యప్ప స్వామి కృపతో ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని వారు కోరారు.అనంతరం నిర్వాహకులు రాజీ రెడ్డి,ఆంజనేయులు గౌడ్ లకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాగుల గడ్డ శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశం గుప్త, శ్రీకాంత్,కొన్నయ్యాల సతీష్,కొన్నయాల వెంకటేశం, కోటంల వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ' సహస్రకుటుంబాని కి 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి.

అనుమతి లేని ప్రైవేట్ హాస్టల్స్ ని తక్షణమే సీజ్ చేయాలి కలెక్టర్ కార్యాలయంలో డీఈఓ కి వామపక్ష విద్యార్థి సంఘం నాయకుల వినతి పత్రం ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల బుధవారం మిమ్స్ కళాశాలపై ప్రమాదవశత్తు కిందపడి మృతి చెందిన సహస్ర కళాశాల యజమాన్యము నిర్లక్ష్యం కారణమని కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ సూపర్ డెంట్ కి డీఈవో కి వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసినారు ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్ మాట్లాడుతూ. మంచిర్యాల జిల్లావ్యాప్తంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టం వచ్చినట్లు ప్రైవేట్ హాస్టల్స్ పెట్టి విద్యార్థుల నుండి 3000 నుండి 10,000 వరకు హాస్టల్స్ ఫీజులు తీసుకుంటూ ప్రవేట్ హాస్టల్స్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.ఇలాంటి అనుమతి లేని హాస్టల్లో పెట్టడం వల్ల విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే సంబంధిత అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదు కాబట్టి తక్షణమే అనుమతి లేని ప్రైవేట్ హాస్టల్స్ పై సంబంధిత మున్సిపల్ అధికారులు మరియు డీఈవో కలెక్టర్ స్పందించి అనుమతి లేని ప్రైవేట్ హాస్టలను సీజ్ చేయాలని చేయాలని అంతేకాకుండా నిన్న అనుమతి లేని నిమ్స్ హాస్టల్ ని నడుపుతున్న హాస్టల్లో కొత్తపల్లి సహస్ర ఇంటర్ సెకండియర్ చదువుతున్న విద్యార్థి మీమ్స్ యజమాన్య నిర్లక్ష్యం వల్ల హాస్టల్లో కిటికీ కి ఎటువంటి గ్రిల్స్ లేకపోవడంతో సహస్ర విద్యార్థిని కింద పడి చనిపోవడం జరిగింది. ఈ విద్యార్థి చావుకి మీమ్స్ యజమాన్యం బాధ్యత వహించి.విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద విద్యార్థి కుటుంబంతో వామపక్ష విద్యార్థి సంఘాలు ధర్నా నిర్వహించి. కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై కలెక్టర్ తక్షణమే స్పందించి ఆ హాస్టల్ ని సీజ్ చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం లేనియెడల దశలవారీగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఏదునూరి అభినవ్, ఏ ఐ ఎస్ బి జిల్లా కార్యదర్శి కనుకుంట్ల సన్నీ గౌడ్, యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి పాల్గొన్నారు.



## లక్ష్యంపై గురి పెడితే ఉన్నత స్థాయికి ఎదుగుతారు

జీనియస్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్, ప్రముఖ ఇంద్రజాలికుడు గద్దపాటి రామకృష్ణ ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్: విద్యార్థులు లక్ష్యంపై గురి పెడితే ఉన్నత స్థాయిని సాధించగలరని జీనియస్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్, ప్రముఖ ఇంద్రజాలికుడు గద్దపాటి రామకృష్ణ తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ సౌజన్యంతో చౌటుప్పల్ పురపాలిక తంగడపల్లి, మండల పరిధిలోని దేవలమ్మ నాగారం లోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో బుధవారం ఇంద్రజాల ప్రదర్శనను వ్యక్తిత్వ వికాస శిక్షణ మిలితం చేసి నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. కులము, మతం, పేదరికం ప్రతిభకు అడ్డు కాదని, ఎంతోమంది క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ఉన్నత స్థాయికి చేరుకున్నారని వివరించారు. మనిషి మెదడు కోటి కంప్యూటర్లతో సమానమని, ఎంతో శక్తివంతమైన మెదడును సరైన విధంగా ఉపయోగించుకుంటే అద్భుతాలు సాధించవచ్చునని తెలిపారు. ఎవరికైనా రోజుకు 24 గంటల సమయమే ఉంటుందని, దాన్ని సక్రమంగా ప్రణాళిక ప్రకారం వినియోగించుకోవాలని సూచించారు. సెల్ ఫోను వినియోగం సమయాన్ని తినేస్తుందని, దానికి బానిసైతే జీవితం నరకంగా మారుతుందని హెచ్చరించారు. సిగరెట్టు, గుట్కా, మద్యం అలవాటు ఎన్నో జీవితాలను నాశనం చేస్తుందని ఉదాహరించారు. విద్యార్థి జీవితం ఎంతో విలువైందనీ చెప్పారు. భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేదరికం నుంచి ప్రపంచం గౌరవించే స్థాయికి ఎదిగారని, ఆయన చెప్పినట్టుగా విద్యార్థులు పెద్ద లక్ష్యాలు పెట్టుకోవాలని వాటిని సాధించేవరకు విశ్రమించకూడదని తెలిపారు. ప్రపంచంలో ఒక మనిషిని పోలిన మనిషి మరొకరు ఉండరని నీకు నువ్వే ప్రత్యేకమని, ఉత్తమ ఫలితాలతో పాఠశాలకు జన్మభూమికి తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని సూచించారు. మండల విద్యాధికారి గురువారావు, ప్రధానోపాధ్యాయురాలు ధీరావత్ భార్గవి, లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ చైర్మన్ తీరందాసు జగన్నాథ్, కార్యదర్శి ఎండి అతహర్ పాష, కోశాధికారి చిలువేరు మంగయ్య, లయన్స్ కటకం ప్రశాంత్, సంపూర్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాంటేషన్" కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్ జులై 30 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (రామవరం) చిల్డ్రన్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా దేశవ్యాప్తంగా చేపట్టిన "మిషన్ ప్లాంటేషన్"లో భాగంగా ఈరోజు కొత్తగూడెం కార్పొరేషన్ 12వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్‌లోని మోడరన్ ఇక్రా స్కూల్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించింది. జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో నడిచే ఈ పిల్లల సంస్థ, 6 నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లల్లో నైతిక విలువలను పెంపొందించడం, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం, దైవభీతి ఆధారిత సత్ సమాజ నిర్మాణానికి కృషి చేస్తుంది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రామవరం టూ టౌన్ సీఐ ప్రతాప్, భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి సాబిర్ పాషా పాల్గొన్నారు. పిల్లలకు చదువుతో పాటు సమాజం పట్ల బాధ్యతను బోధిస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను అప్పగించిన జమాతే ఇస్లామీ హింద్ వారికి అతిథులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా చిల్డ్రన్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా పిల్లలు మాట్లాడుతూ, దివ్య ఖుర్‌ఆన్‌లో "మేము ఈ సృష్టిని సమతుకంగా సృష్టించామని, ఆ సమతుల్యాన్ని భంగపరచకండి" అని అల్లాహ్ సెలవిచ్చాడని గుర్తు చేశారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) "ప్రళయం ముంచుకు వస్తుందని తెలిసినా మీ చేతిలో ఒక మొక్క ఉంటే దానిని నాటండి" అని చెప్పినట్లు తెలిపారు. భూమిపై ఒక మొక్క నాటితే అల్లాహ్ స్వర్గంలో ఒక మొక్క నాటుతాడని, 1500 సంవత్సరాల క్రితమే మొక్కలు పెంచేలా ప్రోత్సహించారని వివరించారు. అనవసరంగా చెట్టు ఆకు కూడా తెంచరాదని, ప్రవహించే నది పక్కనే ఉన్న నీటిని వృధాగా ఖర్చు చేయరాదని ప్రవక్త హెచ్చరించారని పేర్కొన్నారు.ఈ బోధనలను సర్వవ్యాప్తి చేసి, పర్యావరణ పరిరక్షణ కోసం "చేతులు మట్టిలో, మనసులో దేశం ప్రేమ" అనే నినాదంతో చిన్ననాటి నుంచే పిల్లల్లో అవగాహన కలిగించడం కోసం దేశవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు తెలిపారు. కేవలం మొక్కలు నాటడమే కాదు, దేశం పట్ల ప్రేమను కూడా పెంపొందించే పని చేస్తున్నట్లు వారు చెప్పారు. ఈ సంవత్సరం జూన్ నుంచి జూలై మాసంలో దేశవ్యాప్తంగా లక్ష చెట్లు నాటి వాటిని పరిరక్షించే బాధ్యతను చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా తీసుకుందని, ప్రతి పిల్లవాడు తాము చదివే పాఠశాలల్లో, నివసిస్తున్న వీధిలో, మసీదుల్లో ఒక మొక్కను నాటి దానిని పరిరక్షించే బాధ్యత తీసుకునేలా చేయడం జరిగిందని వివరించారు.ఈ సందర్భంగా చిన్నారులు చేసిన పర్యావరణ పరిరక్షణ ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. రుద్రంపూర్ మరియు రామవరం జమాతే ఇస్లామీ శాఖల ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరంలోని మోడరన్ ఇక్రా స్కూల్‌లో పిల్లలు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జమాత్ అధ్యక్షుడు మాజిద్ రబ్బానీ, సభ్యులు అబ్దుల్ బాసిత్, షమీమ్, అజ్మత్, పర్వీన్ సుల్తానా, ఇర్ఫాన్, జావిద్, సుధాకర్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## గుర్రం నరసమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మాచర్ల సంతోష్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామం లో నిరుపేద చేనేత కార్మికులు గుర్రం నర్సమ్మ అకాల మరణం చెందినారు.వారి కుటుంబాన్ని పరామర్శించి,వారికి ఆర్థిక సహాయం కొయ్యలగూడెం కాంగ్రెస్ పార్టీ కన్వినర్ మాచర్ల సంతోష్ కుమార్ చేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పొట్టబత్ని కృష్ణ ,రచ్చ ఉపేందర్ ,తాటి శంకర్, పెంటి వెంకటేశం ,ఎక్కల్ దేవి నర్సింహా ,పుట్ట శ్రీకాంత్, పెంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 42% బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యం: వనమా రాఘవ



ప్రజా గొంతుక న్యూస్ జులై 30 / భద్రాద్రి కొత్తగూడెం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ, ఈ లక్ష్యం సాధించే వరకు బీసీలంతా ఐక్యంగా ముందుకు సాగాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ పిలుపునిచ్చారు. రైల్వే స్టేషన్ వద్ద జరిగిన ఒకరోజు నిరసన నిరాహార దీక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రెండు జాతీయ పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు.రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతామని హెచ్చరించిన వనమా రాఘవ, బీసీలను కేవలం ఓట్ల కోసమే చూడకుండా, రాజ్యాంగబద్ధంగా తమకు రావాల్సిన పదవులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలకు, సబ్బండ వర్గాలకు న్యాయం చేసిన ఏకైక నాయకుడు కేసీఆర్ మాత్రమేనని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. బీసీలకు న్యాయం జరగకపోతే బీసీల తడాఖా ఏంటో చూపెడతామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బహుజన సంఘం నాయకులు భూపతి శీను, తాండ్ర వెంకటేశ్వర్లు, కొదమూరు సత్యనారాయణ, మల్లయ్య, మల్లెల రామనాథం, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, మాజీ కౌన్సిలర్లు రుక్మందర్ బండారి, అంబుల వేణు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాండ్ర నాగబాబు, గౌస్, మల్లలా శ్రీరామ్ మూర్తి, సత్యనారాయణ (సంపు), నవతన్, బొమ్మిడి రమాకాంత్, బొందుగుల శ్రీధర్, పిల్లి కుమార్, నిజాం, వినోద్, కరాటే శీను, నరేందర్, హబీబ్, తెలంగాణ సురేష్ ఎం ఏ చంద్రయ్య, హైమత్, బీ శ్రీనివాస్, బీసీ, ఎస్టీ, ఎస్సీ సంఘాల నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## మర్రిగూడ జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాలలో ప్రతి శనివారం డ్రాయింగ్ పోటీలు.

ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ: మర్రిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతి శనివారం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు .గత శనివారం నిర్వహించిన డ్రాయింగ్ పోటీలకు సంబంధించిన బహుమతులను బుధవారం ఉదయం ప్రార్థన సమయంలో విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది .ఈ పోటీలో ఏడవ తరగతి విద్యార్థి ప్రణవ్ కు మొదటి బహుమతి ,రాఘవేంద్ర రెండవ బహుమతిని గెలుచుకున్నారు.

## అయ్యప్ప స్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన..



ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి హత్నూర మండలం కాసాల గ్రామ శివారులోని రాయి గౌట్ చింతల్ వీర హనుమాన్ దేవాలయం దగ్గర అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించ తలపెట్టిన అయ్యప్ప అయ్యప్ప స్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు.ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,ఆమె కోరారు.అనంతరం నిర్వాహకులు సునీతా లక్ష్మారెడ్డి కి శాలువాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాగుల గడ్డ శ్రీనివాస్ రెడ్డి,కన్యాల సతీష్,వెంకటేశం గుప్త, కొట్ట ల వెంకటేశం, జగదీష్, శ్రీకాంత్,వీరేందర్,మాజీ ఎంఎంపీ నర్సింలు,అంబటి అర్జున్,శ్రీనివాస్ రెడ్డి,శివ శంకర్ రావు,కృష్ణ,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 31 జులై2025

# బీసీలకు 42% రిజర్వేషన్ల కొరకు ఉద్యమాన్ని ఉధృతం చేయాలి



రిజర్వేషన్లను బీజేపీ వ్యతిరేకించడం అన్యాయం జన సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు ప్రజా గొంతుక న్యూస్, (జులై 30)సూర్యాపేట: బీసీలకు 42% రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో కల్పించేలా ఉద్యమాన్ని ఉధృతం చేయాలని,రిజర్వేషన్లను బీజేపీ వ్యతిరేకించడం అన్యాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టరు ఊర రామ్మూర్తి యాదవ్, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మహావీర్ ఫుడ్ కోర్ట్ లోని మినీ ఫంక్షన్ హాల్ లో బుధవారం జన సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తగుళ్ల జనార్ధన్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీలకు స్థానిక సంస్థలతో పాటు అన్ని రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా కుల గణనతోపాటు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్ తీర్మానించడం హర్షణీయమని తెలిపారు. ఈ రిజర్వేషన్లను ముస్లింలకు 10 శాతం వర్తిస్తాయనే సాకుతో బిజెపి పార్టీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ బిల్లును ఆమోదించకుండా అడ్డుకోవడం బీసీలను మోసం చేయడమేనని విమర్శించారు. గతంలో కూడా బిజెపి రథసారథులు వాజ్ పయ్, అద్వానీ, నేటి ప్రధాని నరేంద్ర మోడీ రిజర్వేషన్లపై నోరు మెదపకపోవడం విడ్డూరమన్నారు. మండల్ కమిషన్ కల్పించిన ఓబీసీలకు ఇరవై ఏడు శాతం రిజర్వేషన్లు కూడా పూర్తిగా అమలు కాకుండా నాటి నుంచి నేటి వరకు పాలకులు అడ్డుకోవడం శోచనీయమని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో కూడా బీసీలకు తీరని అన్యాయం జరిగిందని తెలిపారు. తమిళనాడు తరహాలో తెలంగాణ రాష్ట్రం బీసీలకు రిజర్వేషన్ లు కల్పించాలని కోరారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా కానీ బీసీల జీవితాల్లో మార్పు రాలేదన్నారు. రిజర్వేషన్ల బిల్లు తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి దాన్ని అమలు అయ్యేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా అఖిలపక్షం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర పై ఒత్తిడి తెచ్చేలా ఢిల్లీలో ధర్నా చేయాలని నిర్ణయించడం పట్ల వక్తలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మట్టిపల్లి సైదులు, బహుజన మహాసభ నాయకులు వెంకట్, ఐఎఫ్ టియు జిల్లా ఉపాధ్యక్షులు సైదులు, జై భారత్ రాష్ట్ర నాయకులు గుండు వెంకన్న, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు యాదవ్, తెలంగాణ విద్యార్థి వేదిక రాష్ట్ర నాయకులు సందీప్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొల్లెద్దు వినయ్, బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు భద్రబోయిన సైదులు, యాదవ్, రాజ్యాధికార సాధన సమితి నాయకులు బడుగుల నాగార్జున్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు కోల కర్ణాకర్, జన సమితి విద్యార్థి సంఘం నాయకులు బొమ్మగాని వినయ్, జన సేవా సమితి నాయకులు మల్లేష్, శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.



# కుదునూరు గ్రామాన్ని సందర్శించిన బి.ఆర్.యస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం బిఆర్ యస్ పార్టీ డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానెం రామకృష్ణ స్థానిక సంస్థల ఏన్నికలను దృష్టిలో పెట్టుకుని కుదునూరు గ్రామాన్ని సందర్శించడం జరిగింది.ప్రజలు అనేక సమస్యలు తెలియజేసారు.ఈ సందర్భంగా డివిజన్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక అబద్ధాలు చెప్పి అమలు చేయాలని హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేకపోతున్నారు.రైతు రుణమాఫీ 2 లక్షలు చాలా మందికి కాలేదు రైతులు 2 లక్షలు మాఫీ అవుతుంది అని 2 లక్షలకు పైన ఉన్న అమౌంట్ ను అప్పులు చేసి మరి కట్టారు తీరా కట్టిన తర్వాత రుణ మాఫీ కాలేదు రైతులు ఏంతో మంది నష్టపోయరు రైతు బంధు పూర్తి గా లేదు రైతు కుటుంబం లో పెద్ద చనిపోతే ఆ కుటుంబం వీధిన పడకుండా కెసిఆర్ రైతు భీమా ఏర్పాటు చేసారు.అది మర్చిపోయరు.మహిళలకు కళ్యాణ్ లక్ష్మి ద్వారా తులం బంగారం ఇస్తామని చెప్పి మర్చిపోయింది గ్యాస్ 500 రూ ఇస్తానని చెప్పి మర్చిపోయింది ప్రతి కుటుంబంలో మహిళలకు 2500 ఇస్తానని మర్చిపోయింది స్కూటిలు ఇస్తానని మర్చిపోయింది ఈ విధంగా మహిళలను మోసం చేస్తుంది ఆసరా పెన్షన్ వారికి 4,వేలు వికలాంగులకు 6,000 అని ఏన్నికలో చెప్పి మోసం చేసింది ఈ విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలవారిని మోసం చేసింది స్థానిక ఏన్నికల్లో ఓటు తో బుద్ధి చెప్పాలని మన పార్టీ ఎంపీటీసీ లను జడ్పిటిసి లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలియజేసారు.మీకు ఏ సమస్య ఉన్న బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది ఈ కార్యక్రమంలో బిఆర్ యస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు.కో కన్వీనర్ ఐనవోలు పవన్ మాజీ ఎంపీటీసీ నాగేశ్వరరావు యూత్ వైస్ ప్రెసిడెంట్ యన్నమూరి సృజన కుమార్.కుదునూరు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైద్య రంగాల్లో ఉన్న అన్ని రకాల సమస్యలు పరిష్కరించాలి

ప్రతి గ్రామంలో గురుకుల సంక్షేమ కేజీవీబీ హాస్టల్లో హెల్త్ కంప్లైంట్ ఏర్పాటు చేయాలి జిల్లా కేంద్రంలో మెడికల్ మాఫియాను అరికట్టాలి పీవైఎల్ - పి.డి.ఎస్.యు- పీవోడబ్ల్యూ ప్రజా గొంతుక న్యూస్, (జులై 30)సూర్యాపేట:



వైద్య రంగాల్లో ఉన్న అన్ని రకాల సమస్యలు పరిష్కరించాలని, ప్రతి గ్రామంలో, గురుకుల, సంక్షేమ, కేజీవీబీ హాస్టల్ లో హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పీవైఎల్, పీడీఎస్ యు, పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏవో కు అందజేశారు. ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సక్క లు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలో, ఉప ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల పోస్టులు ఖాళీగా ఉండటంతో గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్యం అందని ద్రాక్షగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక మంది ప్రజలు ఆర్థిక స్తోమత సరిగలేక ప్రైవేట్ హాస్పిటలకు వెళ్లలేక అనారోగ్య బారినపడి అవస్థలు పడుతున్న పరిస్థితులు కొన్ని ప్రాంతాల్లో ఉన్నాయి. కొన్ని పిహెచ్సిలో మెరుగైన వైద్యం అందుతున్న సరిపడా స్టాప్ లేకపోవడంతో ఉన్న వారిపై అధిక భారం పడుతుంది వెంటనే సరిపడా స్టాప్ ను అందించాలని కోరారు. సబ్ సెంటర్లో డాక్టర్లు, ఇతర సిబ్బంది సరైన సమయాలకు రాకపోవడం మూలంగా ప్రజల ఇబ్బందులకు గురవుతున్నారు సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పి హెచ్ సి లో మౌలిక సదుపాయాలు కల్పించాలి. ప్రతి మండలంకు ఒక అంబులెన్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ప్రతి పీ హెచ్ సి సెంటర్లో పాము, కుక్క కాటు మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న నకిలీ డాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి. మెడికల్ మాఫియా, ల్యాబ్, స్కానింగ్ సెంటర్, ప్రైవేట్ హాస్పిటల్ లో అధిక ఫీజులు దోపిడిని అరికట్టాలి. కోదాడ ఆసుపత్రికి సంబంధించిన భూమిని స్వాధీనం చేసుకొని అక్రమ నిర్మాణాలను తొలగించి కోదాడ ఆస్పత్రిలో డాక్టర్లను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. హుజూర్నగర్, సూర్యాపేట ఏరియా హాస్పిటల్ లో డాక్టర్లను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. రోగులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా తగ్గ చర్యలు తీసుకోవాలి. సూర్యాపేట ఏరియా హాస్పిటల్ లో రోగుల పట్ల డాక్టర్లు, సిబ్బంది వ్యవహరిస్తున్న పద్ధతులు మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పివైఎల్, పి.డి.ఎస్.యు, పిఓడబ్ల్యు నాయకులు దరవత్ రవి, పోలేబోయిన కిరణ్ కుమార్, బండి రవి, రామ లింగమ్మ, పిడమర్తి భరత్, పులి రాఖి, బోర లెనిన్, కుంటు రవి, రమేష్, సతీష్, మహేష్, అనిల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డులు తీసుకోవడం ప్రజల చిరకాల కోరిక నెరవేరిన వేళ





జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (పాపన్నపేట జూలై 30)బుధవారం,పాపన్నపేట్ మండలం చిత్రియాల్ గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ లో మెదక్ ఆర్డిఓ రమాదేవి, తాసిల్దార్ సతీష్ కుమార్ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని అర్హత గల లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాపన్నపేట మండలంలో స్థానిక శాసనసభ్యులు వారిచే రేషన్ కార్డుల పంపిణీ ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని గ్రామాల వారీగా కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 రోజున ప్రజా పాలన గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు ఇతర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలు దరఖాస్తు చేసుకొని రేషన్ కార్డులు లేవని దరఖాస్తు చేసుకుంటామని తెలపగా ఒక ఫార్మాట్ వారికి అందించి వారు ఇచ్చిన దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హత ఆధారంగా రేషన్ కార్డు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు పాపన్నపేట మండలంలో 479 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయగా కుటుంబ సభ్యుల పేర్ల నమోదు 2342చేసుకున్నారని చెప్పారు.జిల్లావ్యాప్తంగా 9964 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా 34,730 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయడం జరిగిందని. జిల్లావ్యాప్తంగా 44694 మందికి కొత్త రేషన్ కార్డుల ద్వారా లబ్ధి చేకూరింది అన్నారు.ఈ కార్యక్రమంలో పాపన్నపేటఎం.ఆర్.ఓ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హవేలీ ఘన్పూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధిజులై 30) బుధవారం హవేలీ ఘన్పూర్ మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి ముందుగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, తాసిల్దార్ సింధు రేణుక, ప్రజా ప్రతినిధులు తో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు వారి ఆధ్వర్యంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని ఆ రోజు నుంచి ఇప్పటివరకు ప్రతి మండలంలో రేషన్ కార్డులు పంపిణీ జరుగుతుందని తెలిపారు.హవేలీఘన్పూర్ మండలంలో అర్హత కలిగిన వారికి 650 రేషన్ కార్డులు అందించడం జరిగిందని, కుటుంబ సభ్యుల పేర్లు నమోదు 1917 మందికి చేయడం జరిగిందన్నారు.కుచాన్ పల్లి గ్రామంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,33 మందికి ఇవ్వడం జరిగిందని, కొత్తగా కుటుంబ సభ్యుల పేరు నమోదు కొరకు 114 చేయడం జరిగిందన్నారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులలో భాగంగా అర్హులైన ప్రతి వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తదనుగుణంగా ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు.రేషన్ కార్డు అనేది ఒక చిరకాల కోరిక అని అన్నారు.రేషన్ కార్డులో కొత్తగా కుటుంబసభ్యుల పేరు నమోదు చేసుకోవాలన్న ప్రక్రియ గతంలో లేదని ఈ ప్రభుత్వం వచ్చాక కొత్త వారిని రేషన్ కార్డులు నమోదు చేయడానికి నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ప్రతి పేద వారు కడుపు నిండా సన్న బియ్యం తిన్నాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం గొప్ప కార్యక్రమం చేపట్టిందన్నారు.అనంతరం కలెక్టర్ కుచాన్పల్లి ప్రాథమిక పాఠశాలను పరిశీలించి విద్యార్థుల మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించే విధానాన్ని పరిశీలించారు. పాఠశాలలో వసతులు , పిల్లల సామర్థ్యాలు, నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పశు వైద్యశాలను ఆయన తనిఖీ చేశారు పశువైద్యశాలలో డాక్టర్లు అందుబాటులో ఉండాలని కాలానుగుణంగా పశువులకు వచ్చే వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండి వ్యాక్సినేషన్ అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారిని ఆశీర్వదించిన - రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నర్సంపేట ఎం ఏ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన అంజపెల్లి వీరస్వామి - రమ దంపతుల కుమార్తె శ్రీజ కు నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డిఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ,నర్సంపేట నియోజకవర్గ బి జే వైఎంకన్వీనర్ ఆముదాల రమేష్ జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు , బి జే వైఎంజిల్లా కార్యవర్గ సభ్యులు చిలువేరు అన్వేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# అట్టడుగు వర్గాల అభివృద్దే ఎమ్మెల్యే మాధవరెడ్డి లక్ష్యం



మండలకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధికారులకు సన్మానం దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్. ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి అట్టడుగు వర్గాల అభివృద్ధి లక్ష్యంగా దొంతి మాధవరెడ్డి పనిచేస్తున్నారని దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ అన్నారు. దుగ్గొండి మండలంలో ఉన్న అధికారులను మండల కాంగ్రెస్ కమిటీ తో పాటు కలిసి ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.దుగ్గొండి ఎంపీడీవో,ఎమ్మార్వో తో పాటు ఎస్ఐ ని కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను నియోజకవర్గంలో ప్రతి గడపగడపకు తీసుకెళ్తూన్నా ప్రజా నాయకుడు దొంతి మాధవ రెడ్డి అని అన్నారు. పేదవాడి సొంతింటి కల నెరవేర్చే విధంగా నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని,గత బిఆర్ఎస్ 10 సంవత్సర పాలనలో నర్సంపేట నియోజకవర్గంలో ఏ ఒక్క కుటుంబానికి కూడా రేషన్ కార్డ్ ఇవ్వలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనధి కాలంలోనే అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు అయ్యేలా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషి చేశారని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు,ప్రతి ఇంటికి ఉచిత కరెంటు,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ తో పాటు, ఒకే దఫాలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. వరి వేస్తే ఉరే అన్న గత ప్రభుత్వ పాలన భిన్నంగా నేడు సన్నవడ్లను పండించిన ప్రతి రైతుకు 500 రూపాయల బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వం అందించిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఉచితరేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తూన్నా ఘనత రాష్ట్ర ప్రభుత్వందే అన్నారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త క్షేత్రస్థాయిలో పార్టీని మరింత పటిష్టంగా బలపరుస్తూ,సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అజ్మీరా రవీందర్, ఉపాధ్యక్షులు నల్ల వెంకటయ్య, కామ శోభన్ బాబు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ,మాజీ ఎంపిటిసి సభ్యులు బొల్లపెల్లి రాము,నియోజకవర్గ యూత్ నాయకులు ద్యాగం శివాజీ,గిన్నె స్వామి, విరాట్, రాజేశ్వర్ రావు,తదితర మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# సంతాపూర్ పాఠశాలలో సీసీ కెమెరాలు

భద్రతకు ప్రాధాన్యం ఇచ్చిన యువ నాయకుడు షాద్‌నగర్, జూలై 30 (ప్రజా గొంతుక): కేశంపేట్ మండలం సంతాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భద్రతా చర్యలు బలోపేతం కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ యువ నాయకుడు సాజిద్ స్వయంగా ముందుకొచ్చి తన ఖర్చుతో పాఠశాల ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీసు అధికారి అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, గ్రామ పెద్దలు ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఉపాధ్యాయులు అరుణ్, సుష్మ, శ్వేత, అంగన్వాడీ టీచర్ శివలీల, గ్రామస్తులు రమేష్, బాలరాజు, మొకిత్ తదితరులు హాజరయ్యారు పాఠశాలలో భద్రతా పర్యవేక్షణ పెరగడం తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని కలిగించిందని ఉపాధ్యాయ సిబ్బంది అభిప్రాయపడుతున్నారు. యువత ఇలా సామాజిక బాధ్యత తీసుకోవడం అభినందనీయమని గ్రామస్థులు ప్రశంసలు కురిపించారు.

# సొంత వ్యాపారంతోనే ఆర్థిక అభివృద్ధి సాధ్యం

స్వయం ఉపాధి ద్వారా ఎదుగుదల సాధించాలి ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డినందిగామ మండలం మొదల్లగూడలో 'జై భవాని మాత రెస్టారెంట్' ప్రారంభంషాద్ నగర్. జులై 30(ప్రజా గొంతుక) నందిగామ మండలోని, మొదల్లగూడ గ్రామంలోఆర్థికంగా ఎదగాలంటే ఉద్యోగానికే పరిమితం కాకుండా సొంత వ్యాపారాల వైపు మొగ్గు చూపాలని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి సూచించారు. వ్యక్తి తానే స్వయం శక్తిగా మారాలంటే వ్యాపార మార్గమే సరైన దారిగా ఆయన పేర్కొన్నారు.నందిగామ మండలంలోని మొదల్లగూడ గ్రామంలో మాజీ వార్డ్ మెంబర్ సునీత కృష్ణయ్య గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన 'జై భవాని మాత రెస్టారెంట్' ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రారంభోత్సవ ఫీతా కట్ చేసి ప్రసంగించారు. "స్వయం ఉపాధి ఏర్పరచుకున్నవారే సమాజంలో నిలబడతారు. ఆదాయ మార్గాలను తమచేతుల్లోకి తీసుకోవాలి. అలాంటి మోటివేషన్ అందించేందుకు ఈ రెస్టారెంట్ ఓ ఆదర్శంగా నిలుస్తుంది," అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ అశోక్, మాజీ చైర్మన్ విట్టల్, మాజీ సర్పంచ్ ఉమా ప్రవీణ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కట్న మాధవి రవీందర్, బీఆర్ఎస్ నాయకులు జెట్టా కుమార్, బండి రాజు, అజాజ్, దామోదర్ రెడ్డి, షఫీ, అబ్బాస్, శ్రీను, బండి మల్లేష్, కుమారి కృష్ణయ్య, మొయినోదిన్, రమేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాంచంద్రయ్య, ఆంజనేయులు గౌడ్, ప్రభు, శివా చారి, విక్రమ్ రెడ్డి, గుట్ట రాజు శ్రీనివాస్ రెడ్డి, చెరుకు శివా, సుధీర్, మురళి గౌడ్, అన్వారీ రాజు, శేఖర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, మధు, పిఎన్ గౌడ్, రాజు, మనోహర్, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.వ్యవసాయ ప్రాంతాల్లో కొత్త వ్యాపారాలు ఏర్పాటు కావడం అభినందనీయం. యువత ఈ మార్గాన్ని అనుసరించాలని సభలో పలువురు నేతలు అభిప్రాయపడ్డారు.







# ఆంగ్ల బోధకులచే రేబర్తి గ్రామం లో పాఠశాల సముదాయ సమావేశం.

మద్దూరు,మండలం::ప్రజాగొంతుక,ప్రతినిది::(ఏలూరి,బాలకృష్ణ) జులై:30: సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, రేబర్తి గ్రామ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున స్కూల్ కాంప్లెక్స్ చేర్యాల మరియు మద్దూరు మండల ఆంగ్ల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి వరదరాజు ఇన్చార్జ్ మరియు ప్రధాన ఉపాధ్యాయులు బాకీ చంద్ర భాను ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి జిల్లా రిసోర్స్ పర్సన్ శ్రీ పంజ రాజమల్లు గారు(ఈ.ఎల్.టీ.ఏ ప్రెసిడెంట్) పరిశీలకులుగా రావడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతు, విశ్వంలో ఉన్న జ్ఞానాన్ని మన సొంతం చేసుకోవాలి అంటే ఆంగ్లభాష ఒక ప్రధానమైనటువంటి సాధనం అని తెలియజేశారు. అనేక ఆవిష్కరణలు చేయాలి అంటే విజ్ఞానం అవసరమని, అట్టి విజ్ఞానం ఆంగ్లభాషలో నిక్షిప్తమై ఉందని, ఎక్కువ పుస్తకాలు ఇంగ్లీష్ భాషలోనే ముద్రణ చేయడం జరిగింది కావున విద్యార్థులు ఆంగ్లభాషలో పట్టు సాధించాలని తెలియజేశారు. అదేవిధంగా జిల్లా రిసోర్స్ పర్సన్ రాజమల్లు మాట్లాడుతు ప్రస్తుతం నడుస్తున్న తీరులో ప్రతి ఒక్కరూ ఆంగ్ల భాష పై పట్టు సాధించి విజ్ఞానపు అంచలను చేరాలని ప్రతి విద్యార్థి తన అమూల్యమైన జ్ఞానాన్ని పెంచుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని, ఆ స్థాయికి చేరేందుకు ఆంగ్లభాష తోడ్పాటునిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్స్ రామకృష్ణ, కులకర్ణి, మరియు ఉపాధ్యాయులు విజయ్ కుమార్, సురేష్, శ్రీనివాస రెడ్డి, మల్లేశం,జ్యోతి,పద్మ,లక్ష్మీ,నరసయ్య,వేదవతి,ఉమారాణి,లింగారెడ్డి,నరసింహులు,సరోజ మరియు సి ఆర్ పి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల వద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటించాలి.సిడిపిఓ హేమా భార్గవి శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 30: మెదక్ జిల్లా.శివంపేట అంగన్వాడీ కేంద్రంలో వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ హేమా భార్గవి మేడం తెలిపారు. బుధవారం శివంపేటలో ఐసిడిఎస్ సెక్టార్ సమావేశానికి సిడిపిఓ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిడిపిఓ మేడం మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పిచ్చి మొక్కలు, ముళ్లపొ దలు ఉన్నట్లయితే గ్రామపంచాయతీ కి సమాచారం అందించి శుభ్రం చేసేలా చూడాలని తెలిపారు. దీంతోపాటు కేంద్రాల వద్ద కోతులు, కుక్కలు, పశువుల బెదద ఉంటే పంచాయతీ కార్యదర్శి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటించి పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య ఆటపాటలతో విద్యాబోధన చేయాలన్నారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట సూపర్వైజర్ సంతోష అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.







# లబ్ధిదారులకు ఇందిరమ్మ ప్రొసిడింగ్ కాపీలు అందజేత

కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, ముజహిద్ పూర్ పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్ ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి విజయ్ కుమార్ పరిగి నియోజకవర్గ,కుల్కచర్ల మండల పరిధిలోని, ముజాహిద్ పూర్, గ్రామంలో, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం, కుల్కచర్ల మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ ముజాహిద్ పూర్ పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ చంద్రభూపాల్ రావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు కలిసి, 9 మంది నిరుపేదలైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు మాట్లాడుతూ, నిజమైన లబ్ధిదారులకు సెకండ్ విడత ఇల్లు మంజూరు చేయిస్తానని ప్రతి ఒక్కరు త్వరగా ఇందిరమ్మ ఇండ్ల పనులు పూర్తి చేయాలని తెలియ పరచడం జరిగింది, వారితో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, కరబర్ యాదయ్య, వేముల రాములు కండక్టర్ జిల్లాల చంద్రయ్య బోయిని కృష్ణయ్య కిన్నేరి కిష్టయ్య శివకుమార్ శేఖర్ బీమా అశోక్ కటికే నర్సింగ్ స్థానిక నాయకులు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# నాంపల్లి మండల కేంద్రంలో పి హెచ్ సి టిబి పేషంట్స్ కి ఫుడ్ బాస్కెట్స్ పంపిణీ.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ, నాంపల్లి): నాంపల్లి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ నల్గొండ జిల్లా టివి ప్రోగ్రాం అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆదేశాల మేరకు బుధవారం నాంపల్లి పి హెచ్ సి నాంపల్లి సిబ్బంది ఆధ్వర్యంలో నాంపల్లి మండలంలోని టిబి రోగులందరికీ ఫుట్ బాస్కెట్స్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ ఫుట్ బాస్కెట్ కి హాస్పిటల్ సిబ్బంది ఆల్ స్టాఫ్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ భవాని సాగర్ ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఫుడ్ బాస్కెట్ ప్రతి నెల నుండి ఆరు నెలల వారికి అందజేస్తారు. ఆహార పోషకాలతో పాటు టీవీ నిర్మూల నార్థం అందిస్తున్నట్టు తెలిపారు. నాంపల్లి మండల వైద్యాధికారులు డాక్టర్ భవాని సాగర్, డాక్టర్ తరుణ్ పిహెచ్ సిబ్బందిని అభినందించారు .ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఎకా నతం, సూపర్వైజర్ అంజలి, స్టాఫ్ ల్యాబ్ టెక్నీషియన్, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్ స్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అయోధ్య గ్రామంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు

ప్రత్యక్ష ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ జూలై 30 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అయోధ్య గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల ఆధార్ నమోదు, అప్డేట్ కొరకు ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆధార్ నమోదు కేంద్రం సూపర్వైజర్ గంట్యాల ప్రవీణ్ మాట్లాడుతూ 5- 7 సంవత్సరాల పిల్లలకు ఆధార్ అప్డేట్ కు ఎటువంటి ఛార్జీ లేకుండా ఉచితంగా ఆధార్ అప్డేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. 7 సంవత్సరాలు దాటిన విద్యార్థులకు సాధారణ రుసుముతో అప్డేట్ అదేవిధంగా గ్రామ ప్రజలు బయోమెట్రిక్ అప్డేట్, ఫోన్ నెంబర్,చిరునామా, పుట్టిన తేదీలో మార్పులు సాధారణ రుసుముతో చేయబడును అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో అయోధ్య మాజీ గ్రామ సర్పంచ్ జీవన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమరేందర్, ఉపాధ్యాయులు రాజ్ మహమ్మద్, శ్రీనివాస్ ఇతర ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గంగజల, గ్రామ కారోబార్ రాజేందర్ మరియు పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.





RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 31 జులై2025

# మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఐపిఎస్

**ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి జులై 30 )**






బుధవారం రోజు మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మొదటగా స్టేషన్లో ఉన్న ప్రతి ఒక్క పోలీసు ఎలాంటి విధులను నిర్వర్తిస్తున్నారు, సక్రమంగా నిర్వర్తిస్తున్నారా లేదా అని పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ పట్టణంలో ఎలాంటి గాంజాయి, గేమింగ్, బెట్టింగ్, గంబ్లింగ్ నిర్వహించకుండా పరిరక్షించాలని సూచించారు.పోలీసులకు గౌరవం వారి యొక్క యూనిఫామ్ దానిని సక్రమంగా ధరిస్తూ విధులను ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, క్రమశిక్షణ సమయపాలనతో ఉండాలని సూచించారు. ప్రజలను పోలీసులు నిరంతరం కనిపిస్తూ ఎలాంటి సమస్యలకైనా నిమిషాల వ్యవధిలో సంఘటనా స్థలాలకు చేరుకొని, సాధ్యమైనంత వాటిని పరిష్కరిస్తూ ప్రజలను పోలీసుల నమ్మకాన్ని మరింత పెంపొందించాలని సూచించారు.రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు పూర్తి అప్రమత్తలతో విధులను నిర్వర్తించి ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా చూడాలన్నారు.కష్టపడి పనిచేసి ప్రజలకు మంచి సేవలు అందిచలని సూచించారు.ప్రజలకు న్యాయం జరిగినప్పుడు సరైన సమయంలో స్పందించినప్పుడు పోలీసుల కీర్తి ప్రతిష్టలు ఉన్నత శిఖరాలకు చేరుతాయని సూచించారు. సిబ్బంది నిజాయితీతో విధుల నిర్వర్తించాలని సూచించారు.జిల్లా వాసులకు సరైన న్యాయం సరైన సమయంలో అందజేసేలా కృషి చేయాలన్నారు.కేసుల నమోదు దర్యాప్తులో ఎలాంటి జాప్యం వహించకుండా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పట్టణాన్ని వివిధ భాగాలుగా విభజించి ఎస్ఐ అధికారుల పర్యవేక్షణతో కేటాయించి కేసులను కేసుల దర్యాప్తును కేటాయించి ప్రతి ఒక్కరికి సమానమైన విధులు వచ్చే విధంగా పర్యవేక్షించాలన్నారు.పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరూ ఒక కుటుంబంలా కలిసి ఉంటూ విధులను విభజించుకొని కలిసిమెలిసి పనిచేయాలని సూచించారు. తదుపరి పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల పై, కేసుల దర్యాప్తుపై, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు, పట్టణంలో జరుగుతున్న నేరాలను అరికట్టడానికి ప్రత్యేక కార్యచరణ పై, బీట్ సిస్టం, పెట్రోలింగ్, డయల్ 100, జరుగుతున్న నేరాల ను తగ్గించడానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పి డి. ప్రసన్న కుమార్ మరియు డీసీర్బి ఇన్స్పెక్టర్ మధుసూదన్ గౌడ్ మరియు మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్ మరియు సిబ్బంది ఉన్నారు.

# శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి రాష్ట్ర లేబర్ సెల్ కార్యదర్శి



ప్రజా గొంతుక న్యూస్/మేడ్చల్ మల్కాజ్గిరి/తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్ ..తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కలిసిన టిపిసిసి రాష్ట్ర లేబర్ సెల్ కార్యదర్శి శరగడం నర్సింగరావు లేబర్ సమస్యపై చర్చడం జరిగింది.ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రజా గొంతుక న్యూస్ 30 07 2025 మెదక్ జిల్లా వెల్దుర్తి : జెట్పీహెచ్ఎస్ హై..స్కూల్ గెజిటెడ్ హెచ్.ఎం,ప్రస్తుతం విధినిర్వహణ బాధ్యతల్లో ఉన్న ఎం.ఈ.ఓ.అరికెల యాదగిరి పదవీ విరమణ పొందారు, ఈ సందర్భంగా వెల్దుర్తి శ్రీ బాలాజీ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం యాదగిరి గారిని శాలువాతో సన్మానించి ,ప్రతిమను ఆయనకు బహుకరించారు, అనంతరం ఎం ఈ ఓ దంపతులను ఆవుల రాజిరెడ్డి సన్మానించారుఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నేతలు రమేష్ గౌడ్,వంచ భూపాల్ రెడ్డి, వెన్నెవరం మోహన్ రెడ్డి, పడిగే నర్సింలు,అశోక్ రెడ్డి,అశోక్ గౌడ్, సోమప్ప, కృష్ణా గౌడ్, రాజి రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సుధాకర్ గౌడ్ శేఖగౌడ్ శంకర్ గౌడ్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మఠ్రిగూడ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ..



ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మఠ్రిగూడ: మఠ్రిగూడ పోలీస్ స్టేషన్ నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్లో పెండింగ్ కేసులు వివరాలు, అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడుతూ, విచారణ చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో ఏఎస్పీ మౌనిక, ఎస్సై కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ మునుగోడు నియోజకవర్గంలో జరిగిన పలు శుభకార్యాలు, వివాహ వేడుకలకు మునుగోడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు.వారిని ఆహ్వానించిన కుటుంబాలను వ్యక్తిగతంగా ఆశీర్వదించి, తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.పరిసర ప్రజలతో కాసేపు ముచ్చటిస్తూ,వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకోవడమే కాదు%-%వారి మధ్యలో స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించారు. ఈ సందర్శన ద్వారా ప్రజల మధ్య తన సంబంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయా బీఆర్ఎస్ మండల పార్టీ /మున్సిపల్ పార్టీల అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు , యువకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ చౌటుప్పల మున్సిపల్ పరిధిలో ఉన్న తాళ్లసింగారం గ్రామంలో ఉన్న రెండవ వార్డు లో మునుగోడు ప్రజా నేత శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారు సుక్క కృష్ణ సుజాత వారి భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కృష్ణ గ్రామ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి సుక్క నరసింహ సీనియర్ నాయకులు దొనకొండ బాలయ్య మాజీ ఎంపీటీసీ మందారి మార్కు సర్వెల్లి మారయ్య కొమ్ము లక్ష్మయ్య సుక్క కృష్ణ సుక్క రామచంద్రం రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన వసతి గృహాన్ని తనిఖీ చేసిన పి ఓ రాహుల్



ప్రజా గొంతుక జూలై 30 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి:మండల కేంద్రంలో గిరిజన సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాన్ని ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్టు అధికారి వి రాహుల్.ఆకస్మికంగా బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు ఆహార వసతి గృహం యొక్క పరిసరాల పరిశుభ్రత విషయాలను వార్డెన్ రాంబాబు.ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.వసతి గృహంలో పరిసరాలు డార్మెంటరీ పరిశీలించి విద్యార్థులకు సరిపడా మంచాలు ఉండాలని ఆదేశించారు.అలాగే వర్షాకాల నేపథ్యంలో విద్యార్థుల పట్ల వార్డెన్ ప్రత్యేక శ్రద్ధ బాధ్యత తీసుకొని సమయానుకూలంగా మేను ప్రకారం పౌష్టికాహారం అందించే విధంగా చూడాలని రాత్రిపూట విద్యార్థులు బయటికి వెళ్లకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.వసతి గృహంలో పనిచేస్తున్న వార్డెన్ పని తీరు మార్చుకోవాలని.సమయపాలన పాటించాలని వార్డెన్ పై గతంలో చాలా ఫిర్యాదులు వచ్చాయని ఇకనైనా విధానం మార్చుకొని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మునెమ్మ,ఏ సీఎం ఓ రమేష్,వసతి గృహం వార్డెన్ రాంబాబు మరియు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జూబ్లీ ఎన్క్లేవ్ లో పార్కులను, రోడ్డును ఆక్రమిస్తున్నారని ఎమ్మెల్యే గాంధీకి వినతి



శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 30 (ప్రజాగొంతుక) : కొండాపూర్ డివిజన్ పరిధిలోని జూబ్లీ ఎన్క్లేవ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు పార్క్ లను, రోడ్లు కొంత మంది ఆక్రమణ చేసి కబ్జాలకు పాల్పడుతున్నారని, వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీని బుధవారం వివేకానంద నగర్ లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జూబ్లీ ఎనక్లేవ్ కాలనీ వాసులు మాట్లాడుతూ తమ కాలనీ హెచ్ఎండీఏ హుడా అప్రూవ్డ్ లే ఔట్ అని కాలనీలో గల మూడు పార్క్ లను, రోడ్ల ను కొందరు వ్యక్తులు యథేచ్ఛగా కబ్జా చేస్తున్నారని,పార్కులను సంరక్షించాలని హైడ్రా అధికారులకు, జిహెచ్ఎంసీ అధికారులకు పిర్యాదు చేశామని ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని,వారిపై కఠిన చర్యలు తీసుకొని కబ్జాదారుల నుండి పార్క్ లను సంరక్షించాలని ఎమ్మెల్యే గాంధీని వినతిపత్రం ద్వారా కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్కులను, రోడ్ల కబ్జా చేస్తున్నవారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని, కబ్జాదారుల నుండి పార్క్ లను సంరక్షిస్తామని,రోడ్ల ను అక్రమించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, కబ్జాలకు పాల్పడేవారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. కబ్జాదారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# రాష్ట్ర మంత్రికి ఘన స్వాగతం పలికిన మాజీ ఉపసర్పంచ్ జీవితం మహేందర్



గుమ్మడవెల్లి రిజర్వు ఫారెస్ట్ లో.. అడవి శాఖ మంత్రి పర్యటన మహేశ్వరం నియోజకవర్గం లో అడవి శాఖ మంత్రి కొండ సురేఖ పర్యటన ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలో ఉన్నటువంటి రిజర్వు ఫారెస్ట్ ను సందర్శించిన అడవి శాఖ మంత్రి కొండా సురేఖ, తో పాటు మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి స్టీల్ బాల్స్ తో మొక్కలు అధిక శాతం పెరగడానికి టీవీ9 మరియు పల్లవి గ్రూప్ స్కూల్స్ ప్రజలు భాగస్వామ్యంతో గుమ్మడవెల్లి గ్రామ ఫారెస్ట్ లో మొక్కలను పెంచడం కోసం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఎక్కువ మోతాదు లో మొక్కలను నాటడం జరిగింది మొక్కలు నాటే ప్రాంతాలు అనుకూలంగా లేని ప్రాంతాలలో డ్రోన్ మరియు ఎలిఫర్తో సీడ్స్ వేద్దగాలి మొక్కలు పెరిగేలాగా కార్యక్రమాన్ని ఒక ఉద్యమం లాగా చేస్తామని మంత్రి చెప్పడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఆఫీసర్లు కందుకూర్ మండల్ సీనియర్ నాయకులు ఏనుగు జంగారెడ్డి కృష్ణా నాయక్ బొక్క జంగారెడ్డి, అందుకుల సత్యనారాయణ, గ్రంథాలయ కమిటీ చైర్మన్ మాజీ పాండురంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్, ఎగిడి కృష్ణ రాకేష్ గౌడ్ సురేందర్ మండలాల్లోని వివిధ గ్రామాల నాయకులు పల్లవి గ్రూప్స్ విద్యార్థులు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# స్థానిక ఎన్నికల్లో గెలుపు మాదే

ప్రజల దృష్టి మళ్ళించేందుకు బిఆర్ఎస్ కుట్రమాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి జులై 30)మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ డెవలప్మెంట్ విజన్ ఉన్న లీడర్ అని,విజయ డైరీ డిడి కార్యాలయం తరలిపోయిందని బిఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మెదక్ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి మధుసూదన్ రావ్ లు తెలిపారు. బుధవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు.ప్రజల దృష్టి మళ్ళించేందుకు బిఆర్ఎస్ నేతలు కుట్ర చేస్తున్నారని, వారి కుట్రలను పటా పంచలు చేసే రోజులు ముందున్నాయన్నారు.రూ 55కోట్ల తో త్వరలో మెదక్ పట్టణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు వారు తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో ఎన్ని కార్యాలయాలు సిద్ధిపేట కు సంగారెడ్డి కి తరలిపోయాయో బిఆర్ఎస్ శ్రేణులు చెప్పాలని డిమాండ్ చేశారు. మెదక్ నుంచి తరలిపోయిన కార్యాలయాలను మెదక్ కు తీసుకువచ్చేలా ఎమ్మెల్యే రోహిత్ రావ్ కృషి చేస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు.అబద్దాలు మానుకొని మెదక్ అభివృద్ధి పై సలహాలు ఇస్తే గౌరవిస్తామని, ఏది పడితే అది మాట్లాడితే సహించబోమని వారు హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందెందుకు బిఆర్ఎస్ నేతలు అవాస్తవాలు మాట్లాడుతున్నారని, వాటిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని ఆయన అన్నారు.సమావేశం లో మెదక్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ముత్యం గౌడ్, లింగం,లక్ష్మి నారాయణ,కొర్వి రాములు, వసంత్ కుమార్, అవారి శేఖర్, సమీ, దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బొజ్జ పవన్,హంజద్, భానీ, నిఖిల్ తదితరులు పాల్గోన్నారు.

# ఆగస్టు 10 నాటికి జిల్లాలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించాలి..



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఆగస్టు 10 నాటికి జిల్లాలో ప్రతి పంచాయతీ రాజ్ ఏఈ పరిధిలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాబోయే 5 సంవత్సరాల వరకు ఎటువంటి పనులు చేపట్టాల్సిన అవసరం రాకుండా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ తరపున మంజూరు చేసిన అభివృద్ధి పనులు త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని, స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో కోడ్ ఇబ్బంది రాకుండా ముందస్తుగా పనులు గ్రౌండ్ చేసి పెట్టుకోవాలని, ఆగస్టు 10 నాటికి ప్రతి ఏఈ పరిధిలో మంజూరు చేసిన పనులు తప్పనిసరిగా ప్రారంభం కావాలని అన్నారు.జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, సిపిఓ రవీందర్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చలో దోస్త్ చెస్ ఆడుదాం పాలమూరు ఎన్నారై శ్రీకారం





మహమ్మదాబాద్ జులై 30 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం ఈ చెస్ ఆటను ఇంట్లో ఉండి అమ్మ నాన్న అన్న అక్క తమ్ముడు చెల్లి, ఇంట్లో కూర్చొని ఆడే ఆట ఏకైక ఆట చెస్ ఈ గేమ్ ను ప్రతి ఒక్కరూ ఒక ఆటను కాకుండా ఒక స్ఫూర్తివంతమైనది నిదర్శనంగా ఆదర్శంగా తీసుకుంటే ప్రతి ఒక్కరూ గెలవడానికి ప్రయత్నించే దిశగా పాల్గొంటారని ఆశిస్తూ ఈ చెస్ ఆటను ఒక ఉద్యమం లాగా ముందుకు తీసుకెళ్లాలని పాలమూరు ఎన్నారై ఫోరం చెస్ నెట్వర్క్ టీం ముఖ్య ఉద్దేశంఉమ్మడి పాలమూరు జిల్లా 80 మండలాలు పదివేల చదరంగ బోర్డును పంపిణీ చేస్తారు పాలమూరు ఎన్నారై ఫోరం కన్వీనర్ మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు, మహమ్మదాబాద్ మండల్ 38 పాఠశాలలు 178 చదరంగం బోర్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, మండల విద్యాధికారి రాజు నాయక్, మహబూబ్ నగర్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు దోమ వెంకటేష్, మహమ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు కె యం నారాయణ, మాజీ ఎంపీపీ శాంతి రంగ్య నాయక్, మాజీ ఎంపీటీసీ అక్బర్, మాజీ కో ఆప్షన్ నెంబర్ రహీం, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పాండురంగారెడ్డి, నంచర్ల ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ హాయంలో చేసిన అభివృద్ధి కనబడలేదా

**ప్రజా గొంతుక న్యూస్ 30 07 2025**



మెదక్ జిల్లా వెల్దుర్తి గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేయలేదు అని అవాకులు చెవాకులు మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులకు హిస్టారీతిగా మాట్లాడొద్దని హెచ్చరించారు గత ప్రభుత్వ హాయంలో మంజీరా మీద ఏడు చెక్ డ్యాములు, హల్దీ వాగు పైన 4 చెక్ డ్యాములు గత ప్రభుత్వ హయాంలో కట్టినవి కావా. తూప్రాన్ నుండి నర్సాపూర్ వరకు డబుల్ రోడ్డు నిర్మించింది కాంగ్రెస్ నాయకుల కళ్ళకు కనబడడం లేదా, వెల్దుర్తి ఉప్పులింగాపూర్ నర్సాపూర్ హెడ్ క్వార్టర్రో 600 డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం పూర్తి ఐ లబ్ధిదారులకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న సమయంలో ఎన్నికల కోడ్ వలన ఆగిపోయిన విషయం ఈ కాంగ్రెస్ నాయకులకు తెలియదా.. వెల్దుర్తి హెడ్ క్వార్టర్లు 10 ఫీట్లున్న రోడ్డును మధ్యలో డివైడర్ నిర్మించి 60 ఫీట్ల రోడ్డుగా తీర్చిదిద్ది రోడ్డు వైండింగ్లో కోల్పోయిన బాధితులకు 100 డబుల్ బెడ్రూంలు వెల్దుర్తి హెడ్ క్వార్టర్లో కట్టిచ్చి ఇచ్చింది నిజం కాదా...ఉప్పు లింగాపూర్ లో పేదలకు 48 డబుల్ బెడ్ రూములు ఇచ్చింది ఈ నాయకులకు కనబడడం లేదా..నియోజకవర్గంలో అన్ని మండలాల్లో పేద ఎస్సీలకు మూడు ఎకరాల భూములు ఇచ్చింది ఈ కాంగ్రెస్ నాయకులకు కనిపించడం లేదా, నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కళ బస్ డిపో నిర్మాణం జరిగింది గత ప్రభుత్వ హయాంలో కాదా. నర్సాపూర్ హెడ్ క్వార్టర్ లో వంద పడకల ఆసుపత్రి నిర్మించింది గత ప్రభుత్వం కాదా..ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో వైకుంఠధామాలు పల్లె ప్రకృతి వనాలు ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ అందజేసింది కేసీఆర్ ప్రభుత్వం కాదా. ప్రతి క్లస్టర్లో రైతులు చర్చించుకోవడానికి వ్యవసాయ అధికారులను సంప్రదించి వాళ్ళ పంటలను సంరక్షించుకోవడానికి ఒక చోటు ఉండాలనే ఉద్దేశంతో మూడు నాలుగు గ్రామపంచాయతీలను కలిపి ఒక క్లస్టర్ గా చేసి రైతు వేదికలు నిర్మించింది గత కెసిఆర్ ప్రభుత్వం కాదా..పర్యాటక కేంద్రంగా విరాసిల్లుతున్న నర్సాపూర్ ఫారెస్ట్ అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో అర్బన్ ఫారెస్ట్ కట్టి వివిధ పర్యాటకుల కోసం ఆహ్లాదం పెంపొందించాలనే ఉద్దేశంతో డెవలప్ చేస్తే అదే అడివి మధ్యలో ప్యారా నగర వద్ద హైదరాబాద్ చెత్త తెచ్చి అడవి మధ్యలో డంపింగ్ యార్డ్ నిర్మిస్తే నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కనీసం వ్యతిరేకించారా అదే డంపింగ్ యార్డ్ అక్కడ నిర్మించ వద్దని ప్రజలతో కలిసి ప్రజా ఉద్యమం నడిపింది నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గారు ఎంతసేపు గత ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు తప్పితే మీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మంది మీద నిందలు వేయడం ఎందుకు ఇకనైనా మీ పద్ధతి మార్చుకొని ప్రజలకు మంచి చేయండి మీరిచ్చిన హామీలను నెరవేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలోకి రండి అప్పుడు ప్రజలు నిర్ణయిస్తారు ఏ ప్రభుత్వం ఏం చేసిందో..ఇకనైనా మీ పిచ్చి మాటలు కారు కూతలు బందు చేయండి వెల్దుర్తిల మండల నాయకులు హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వంచ భూపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్ నర్సింలు ప్రతాపరెడ్డి అశోక్ రెడ్డి అశోక్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి శాకారం శ్రీనివాస్ గౌడ్ పాలంచ శేఖర్ మల్లేష్ గౌడ్ శ్రవణ్ సిద్ధి రాములు ఖజా మైనుద్దీన్ తదితరులు పాల్గొనడం జరిగింది..

# ఎం డీ అర్ ఫౌండేషన్‌కు గేమ్ చేంజర్ అవార్డు.





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరు జులై 30,హైదరాబాద్ బాచుపల్లి ఎస్ వి ఎం గ్రాండ్ హోటల్‌లో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన గేమ్ చేంజర్ అవార్డు 2025, కార్యక్రమంలో ఎం డీ అర్ ఫౌండేషన్ కు గేమ్ చేంజర్ అవార్డు ను ప్రధానం చేశారు గౌరవించారు. ఈ కార్యక్రమంలో ఎం డీ అర్ ఫౌండేషన్ అధ్యక్షులు మధు సుధన్ సంస్థ తరఫున అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎం డీ అర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి దేవేందర్ రాజు ప్రోత్సాహం మరియు కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ సహకారంతో ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. ఫౌండేషన్ చేపట్టిన ముఖ్యమైన సేవలలో గుర్తు తెలియని మృతదేహాల దహన కార్యక్రమాలు, ఉచిత ఆరోగ్య శిబిరాలు, ఆర్థికంగా బలహీనులైన విద్యార్థులకు విద్యా సహాయం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, అలాగే ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక, నిత్యావసర సరుకులు మరియు మానసిక మద్దతు వంటి సేవలు ఉన్నాయి. ఈ అవార్డు మా సేవా కార్యక్రమాల పట్ల సమాజం చూపిన అంగీకారానికి నిదర్శనం. ఇది మా బాధ్యతను మరింత పెంచింది. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రజాపయోగ సేవలతో ముందుకు సాగుతాం.

# గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలో ఎన్ హెచ్ 167 పై అఖిలపక్షం ధర్నా

**ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్**






కీతవారిగూడెం గ్రామ శివారులో గడ శ్రీనివాస స్టోన్ క్రషర్ మిల్లు నుండి రాత్రి సమయంలో క్రషర్ మిల్లు నుంచి వచ్చే అతి భారీ శబ్దాలతో దాని నుండి వెలువడే విషవాయువులతో ఊపిరాడకుండా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.గత రెండు సంవత్సరముల నుండి క్రషర్ మిల్లు కెపాసిటీ పెంచి దానికి కావలసిన రాయిని సేకరించుట కొరకు ఎక్కువ మోతాదులలో పేలుడు పదార్థాలు తెచ్చి బ్లాస్టింగ్ స్థాయిలను పెంచడం వలన చుట్టూ ఉన్న వ్యవసాయ భూములు భూసారములు కోల్పోయి మరియు వ్యవసాయ బోర్లు పూడిపోయి రైతులు తీవ్రమైన నష్టాన్ని చవిచూస్తూ చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఎన్నిసార్లు యాజమాన్యులకు విన్నవించుకున్న ఏమాత్రం లెక్కపెట్టకుండా జూలై 26న సాయంత్రం 7.30 నిమిషాలకు అతిపెద్ద భారీ శబ్దంతో కూడిన బ్లాస్టు చేయడం జరుగుట వలన ప్రజలు భయభ్రాంతులకు గురి కావడం కాకుండా పేలిన పది నిమిషములకు ఊరు చుట్టూ ఒక రకమైన దుర్వాసనతో విషవాయువులు కమ్ముట వలన ప్రజలు ఊపిరి పీల్చుకోవడము ఇబ్బందికరంగా మారింది ఈ విషయమై గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు అఖిలపక్షంగా ఏర్పడి ఉన్నతాధికారులకు తెలియజేయడం జరిగింది. ఈ విషయమై మండల రెవెన్యూ అధికారి మరియు ఎస్ఐవెంటనే స్పందించి పరిశీలించినా కూడా మరుసటి రోజు జూలై 28 న సాయంత్రం ఏడు గంటలకు యధావిధిగా బ్లాస్టింగ్ చేయడం జరిగింది. దీనిపై చర్యలు తీసుకొనుటకు బుధవారం గరిడేపల్లి మండలం కీతవారిగూడెం యన్ ఎచ్ 167 రోడ్డుపై గ్రామ ప్రజలు అఖిలపక్షం పార్టీల నాయకులు ధర్నా చేస్తూ నిరసన తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు. తుమ్మల సైదయ్య, సుందరీ వీర రాఘవయ్య, మామిడి వెంకటేశ్వర్లు, కీతా రామారావు, ఎన్ చిట్టిబాబు, బొల్లెపల్లి శ్రీనివాస్, బొమ్మకంటి వెంకయ్య, ఎల్లావుల నారాయణ. ఆవుల సైదులు, ఇండ్ల వెంకటేష్ పాలెల్లి జంగయ్య పెండెం ధన మూర్తి జుట్టుకొండ శ్రీను,జుట్టుకొండ చిన్నబ్బయి కీత నాగరాజు తెలపాటి నరేష్, పెండెం దనమూర్తి, ముతనేని సంజయ్ బాబు సుంకరి మోహన్ రావు,అమర్ గాని బక్కయ్య,బండారు బిక్షం,చిన్నగాని వెంకటేష్,నర్సింగ్ బుర్రయ్య, పాలుల్లి పెద్ద ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు




# గోవర్ధన్ డ్రైవర్ సర్వీ సెస్ సెంటర్ ను ప్రారంభించిన.. పారిజాత నరసింహారెడ్డి

బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ సాయి నగర్ లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 19వ డివిజన్ సాయి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన గోవర్ధన్ డ్రైవర్ సర్వీసెస్ కార్యాలయాన్ని ప్రారంభించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గోవర్ధన్ రెడ్డి, కుల్ల జంపయ్య, గిరి ముదిరాజ్, అంజి యాదవ్ తదితరులు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 31 జులై2025

# పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ మానిటరింగ్ చేయాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రతి గర్భిణీ మహిళ అంగన్వాడి కేంద్రాలలో నమోదు అయ్యేలా చూడాలి ప్రతి గర్భిణి, బాలింతలకు పౌష్టిక ఆహారం అందేలా చర్యలు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లాలో 5 సంవత్సరాల వయస్సు లోపు పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంక్షేమ శాఖ పని తీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని 5 సంవత్సరాల లోపు పిల్లలందరి ఎత్తు, బరువు రెగ్యులర్ గా చెక్ చేయాలని, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే పిల్లలను కూడా తప్పనిసరిగా చెక్ చేసి సామ్ (బరువు తక్కువ), మామ్ (ఎత్తు తక్కువ) పిల్లలను గుర్తించాలని అన్నారు. ప్రతి నెలా ప్రైవేట్ పాఠశాలలో చదివే పిల్లల ఎదుగుదల మానిటరింగ్ కోసం షెడ్యూల్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోషక లోపం ఉన్న పిల్లలకు తప్పనిసరిగా బాలామృతం ప్లస్ సరఫరా చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీల నమోదు 100% ఉండాలని, మంథని సెక్టార్ లో 66 గర్భిణుల రిజిస్ట్రేషన్ జరిగితే, సుల్తానాబాద్ , గర్రెపల్లి వంటి సెక్టార్ లలో 170 పైగా జరుగుతున్నాయని , లోపాలను గుర్తించి పూర్తి స్థాయిలో ప్రతి గర్భిణీ మహిళ అంగన్వాడీ కేంద్రంలో నమోదయ్యేలా చూడాలని అన్నారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు సమన్వయంతో పని చేయాలని, ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ జరిగిన ప్రతి గర్భిణీ మహిళ తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలో రిజిస్టర్ కావాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణిగా ఉన్నప్పుడు అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం తీసుకుంటే పిల్లల ఎదుగుదల బాగుంటుందని ప్రచారం చేయాలని అన్నారు. గర్భిణీ మహిళల రిజిస్ట్రేషన్ తో పాటు ప్రతి నెలా 21 రోజులు అంగన్వాడీ కేంద్రానికి తప్పనిసరిగా వచ్చేలా ఫాలో అప్ చేసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రానికి తక్కువగా వచ్చే గర్భిణులను ట్రాక్ చేయాలని, ప్రతి గర్భిణీ మహిళకు పౌష్టికాహారం అందించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల అటెండెన్స్ తక్కువగా ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గర్భిణీ మహిళలు, బాలింతలు,5 సంవత్సరాల లోపు పిల్లలకు పౌష్టికాహారం అందించడం కోసమే అంగన్వాడీ వ్యవస్థ ఏర్పాటు చేశామని, పిల్లలు అంగన్వాడీ కేంద్రానికి రాకపోతే వారి పోషణ సరిగ్గా ఎలా ఉంటుందని కలెక్టర్ ప్రశ్నించారు. అంగన్వాడీ కేంద్రంలో నమోదైన పిల్లల హాజరు వివరాలను రెగ్యులర్ గా సిడిపిఓ, సూపర్ వైజర్లు రివ్యూ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అంగన్వాడి సెంటర్ లో అవసరమైన పౌష్టికాహారం నిల్వలు, త్రాగు నీటి సరఫరా చెక్ చేసుకోవాలని అన్నారు. సూపర్ వైజర్లు ప్రతి రోజూ రెండు అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత పాటించడం యొక్క ప్రాముఖ్యత గురించి సిబ్బందికి అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల అభివృద్ధిపై అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశం



శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 30 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చెరువుల అభివృద్ధికి,సుందరీకరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అధికారులను ఆదేశించారు. బుధవారం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెరువుల అభివృద్ధి, సుందరీకరణ పనులపై ఎమ్మెల్యే, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చందానగర్ డివిజన్ పరిధిలోని బక్షి కుంట, రేగులకుంట, పటేల్ చెరువు , గంగారాం పెద్ద చెరువు ల సుందరికరణ లో భాగంగా న్యాయ చిక్కులు, కోర్ట్ పరిధిలో ఉండడంతో సుందరీకరణ పనులకు ఆటంకం ఏర్పడిందని, దీంతో పనులలో జాప్యం నెలకొందని,త్వరితగతిన న్యాయ వివాదాలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, టీడీఆర్ వంటి అంశాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూసి చెరువుల అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించాలని అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. చెరువుల చుట్టూ స్థలాల యజమానులతో చర్చించి ఎటువంటి ఆటంకం లేకుండా పనులను పూర్తి స్థాయిలో చేపట్టాలని అన్నారు. యజమానులు కూడా సహకరించి చెరువుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు.చెరువులలో కలుషిత నీరు కలువకుండా చర్యలు చేపట్టాలని,చెరువు కట్టల బలోపేతం, చెరువుల పైన గ్రీన్ కవర్ పెంచడం వంటి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఎస్ ఈ శ్రీనివాస్, ఈఈ నారాయణ, డీఈ నళిని, ఏఈ లక్ష్మీ నారాయణ, ఏఈ శ్రీనివాస్, ఏఈ శశాంక్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి స్థలాల్లో ఉన్న ఇండ్లకు ఇండ్ల పట్టాలి ఇవ్వాలి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుమేకల దాస్.

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్






మంచిర్యాల జిల్లా బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నస్పూర్ మండల సమితి ఆధ్వర్యంలోసింగరేణి స్థలాల్లో ఇండ్లు నిర్మించుకొని ఉన్న స్థలాలను రెవెన్యూ కు అప్పగించి జీవో నెంబర్ 76 ప్రకారం శ్రీరాంపూర్ లోని హిమ్మత్ నగర్ భగత్ సింగ్ నగర్ సుందరయ్య నగర్ కృష్ణ కాలనీ గుడిసెల వాసులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నస్పూర్ ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా చేసి తాసిల్దార్ సంతోష్ కి మెమొరాండం ఇవ్వటం జరిగింది. అనంతరం మండల కార్యదర్శి జోగుల మల్లయ్య సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీ ల హామీలను అమలు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. నస్పూర్ మండల పరిధిలో సింగరేణి స్థలాల్లో ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న వారికి గత ప్రభుత్వం జీవో నెంబర్ 76 తో ఇండ్ల పట్టాలు అందజేసింది ఇంకా అందరి వారు చాలామంది ఉన్నారు వారందరికీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి స్థలాలను రెవెన్యూ అప్పగించి పట్టాలు ఇవ్వని వారికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అదేవిధంగా 6 గ్యారంటీలు అమలు చేయాలని కోరుతున్నాం గృహలక్ష్మి, మహాలక్ష్మి, యువ వికాసం, ఆరోగ్య భద్రత, చేయుత పథకం ఇప్పటికీ ప్రజలకు అందుబాటులో లేకుండా పోయింది. వెంటనే అమలు చేయాలని కోరుతున్నాం. గృహ జ్యోతి పథకం 6 గ్యారంటీలు దరఖాస్తు చేసుకున్న వారి ఆన్లైన్లో సరిగా నమోదు చేయక చాలామంది గృహజ్యోతి పథకానికి దూరంగా ఉన్నారు అది పూర్తిగా ప్రభుత్వ అధికారుల వైఫల్యం వెంటనే ఆన్లైన్లో గృహజ్యోతిక పథకానికి అందర్నీ అర్హులని చేయాలని కోరుతున్నాము. 1)సింగరేణి స్థలాల్లో ఇండ్లు నిర్మించుకున్న వారికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలి. 2)6 గ్యారంటీలు పూర్తిగా అమలు చేయాలి. 3)చేయూత పథకం 4 వేల పెన్షన్ ,10 లక్షల ఆరోగ్య బీమా అమలు చేయాలి. 4)గృహజ్యోతి పథకం కు దరఖాస్తు చేసుకున్న ఆన్లైన్లో లేవని ఉచిత విద్యుత్ అమలు కాని వారికి ఆన్లైన్ ఓపెన్ చేయాలి. 5)అర్హులైన వారందరికీ షరతులు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి. 6) మహాలక్ష్మి కింద మహిళలకు 2500 ఇవ్వాలి. 500 కి గ్యాస్ ఇవ్వాలి. 7) అర్హులైన వారందరికీ రేషన్ కార్డ్ ఫుడ్ సెక్యూరిటీ కార్డు (%ఖీూజ%) ఇవ్వాలి. పై సమస్యలను పరిష్కరించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి లింగం రవి జిల్లా కార్యవర్గ సభ్యులు రేగుంట చంద్రశేఖర్,జిల్లా కౌన్సిల్ సభ్యులు పూజారి రామన్న కొట్టే కిషన్ రావు కొత్తపల్లి మహేష్ ఎలవేన సారంగపాణి మండల నాయకులు తంగలపల్లి సురేష్మోగురం రాకేష్ కోడి వెంకటేశం రంగు రమేష్ అంజయ్య .తదితరులు పాల్గొన్నారు

## స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్గా పదోన్నతి పొందిన మెదక్ ఆర్డిఓ రమాదేవి



మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ను కలిసి పూలబోకే అందించిన రమాదేవిశు భాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి జులై 30)స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్గా మెదక్ ఆర్డీవో రమాదేవికి పదోన్నతి లభించింది ఇటీవల ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్లగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 46 మందికి పదోన్నతి కల్పించింది. ఇందులో మెదక్ ఆర్డీవో రమాదేవికి పదోన్నతి రావడం పట్ల వివిధ శాఖల జిల్లా అధికారులు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి పొందిన రమాదేవికు జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదోన్నతి బాధ్యతలను మరింత రెట్టింపు చేస్తుందని రెవెన్యూ పరంగా ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడంలో రమాదేవి సేవలు. అభినందనీయమన్నారు.




## పాఠశాలకు పోడియం బహుకరణ

ప్రజాగొంతుక (పాపన్నపేట, జూలై 30) మండల పరిధిలోని కుర్తివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008- 09 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు బుధవారం ఆ పాఠశాలకు పోడియం ను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు పూర్వ విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ చేయూతనందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితోపాటు పూర్వ విద్యార్థులు నవీన్ రెడ్డి, క్రిష్ణ, బాలయ్య, సతీష్ తో పాటు సిఆర్పి దేవయ్య ఉన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్ లైన్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్,





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ రామచంద్రాపురం జులై 30,రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ 12 వ బ్లాక్ లో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ పనులను ఈరోజు స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆకస్మిక తనిఖీలు చెయ్యడం జరిగింది.జరుగుతున్న పనుల నాణ్యతను పరిశీలించి,అలాగే బస్తీ లో ఉన్న ప్రతి ఒక్కరి నూతన పైప్ లైన్ లోకి కలుపుకోవాలి అని,పాత డ్రైనేజీ పైప్ లైన్ మొత్తం మూసి వేస్తారు అని,త్వరగా ఇంటర్నల్ లైన్ కలుపుకుంటే త్వరలోనే సీసీ రోడ్ కూడా వేయిస్తా అని హామీ ఇచ్చిన కార్పొరేటర్.అలాగే బస్తీ లో కొంత మందికి మంచి నీటి పైప్ లైన్ కనెక్షన్ లేదు అని తెలుపడంతో వెంటనే సంబంధిత జలమండలి సిబ్బంది నాయక్ కు ఆదేశించి,సంబంధిత పత్రాలు తీసుకుని కనెక్షన్ ఇవ్వాలి అని సూచించారు.వారితో మహేందర్ రెడ్డి,పుట్నల్ సత్యనారాయణ,పుట్నల్ అశోక్,ఫుట్బాల్ సురేందర్,కుమార్,జన్ముల యాదయ్య,అరుణ్,భాస్కర్ తదితరులు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అంద జేత

ప్రజా గొంతుక//హత్నూర జులై30// ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఒక భరోసా లాంటిదని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.బుధవారం సిరిపురం గ్రామానికి చెందిన వడ్ల వీరమని భర్త రుక్కయ్య గత కొన్ని రోజుల కిందట అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ముఖ్య మంత్రి సహాయనిదికి దరఖాస్తు చేసుకోగా వారికి మంజూరైన 42000, వేల చెక్కును నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు సిరిపురం మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లా రెడ్డి,వెంకట్ రెడ్డి,నర్సింలు,కుమ్మరి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు



# నాగార్జునసాగర్ కు భారీ వరద ప్రవాహం

కొనసాగుతున్న భారీ ఇన్ ఫ్లో 26 క్రస్ట్ గేట్లు పైకి ఎత్తి దిగువకు నీటి విడుదల సాగర్ లో పర్యాటకుల సందడి......నల్లగొండ జిల్లా ప్రతినిధి: షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్:జులై:30 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నాగార్జునసాగర్ జలాశయం వద్ద పర్యాటకుల సందడి 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదలరోజు తెలంగాణ ఆంధ్ర నుంచి అధిక సంఖ్య పర్యాటకులు చేరుకోవడంతో సాగర్ పరిసరాలు రద్దీగా మారాయి. పర్యాటకుల సందడి..సాగర్ అందాలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో పర్యాటకులు వస్తున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. సాగర్ రిజర్వాయర్ గేట్ల నుంచి వదులుతున్న కృష్ణమ్మ అందాలను చూస్తూ పర్యాటకులు పరవశిస్తున్నారు. ఒకవైపు ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూనే మరోవైపు సాగర్ జలాశయం వద్ద పర్యాటకులు సందడి చేస్తున్నారు.సాగర్ వద్ద కనువిందు చేస్తున్న కృష్ణమ్మ సోయగాలను తిలకించేందుకు పర్యాటకులు సాగర్ కు తరలి వస్తున్నారు. క్రస్ట్ గేట్ల మీదుగా జాలువారుతున్న కృష్ణమ్మ అందాలను చూసేందుకు పర్యాటకుల తాకిడి ప్రారంభమైంది.రెండో రోజు తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా వివిధ ప్రాంతాల నుంచి భారీగా పర్యాటకులు సాగర్ కు వస్తున్నారు. దీంతో కృష్ణమ్మ పరవళ్ళును చూసేందుకు టూరిస్టులు నాగార్జున సాగర్ కు క్యూ కడుతున్నారు. నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాల్లో పర్యాటకులు సందడి చేస్తున్నారు. క్రస్ట్ గేట్ల మీదుగా పాల నూరుగువలే జాలువారుతున్న కృష్ణమ్మ సోయగాలను పర్యాటకులు తమ సెల్ ఫోన్లలో బంధించుకుంటున్నారు. ప్రాజెక్టు వద్ద ఫోటోలు దిగుతూ పర్యాటకులు సందడి చేస్తున్నారు.



# బిఆర్ఎస్ నాయకుల మాటలు అవాస్తవం

విజయ డైరీ మెదక్ నుంచి తరలిపోలేదు బ్లాక్ అధ్యక్షులు హాఫీజ్ మొల్సబ్ సాబ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి జులై 30 ) విజయ డైరీ మెదక్ నుంచి సంగారెడ్డికి తరలిపోయిందని నిన్నబిఆర్ఎస్ నాయకులు చేసినటువంటి మాటలులను మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్ సబ్ తప్పు పట్టారు , విజయ డైరీ డైరెక్టర్ డిడి రమేష్ తో మాట్లాడి వివరణ కోరగా స్టాఫ్ తక్కువగా ఉన్న కారణంగా ఉమ్మడి జిల్లాలో విధులు నిర్వహించాల్సి వస్తుందని అంతే తప్ప అని విజయ డైరీ ఎక్కడికి తరలిపోదని ఆయన సమాధానం ఇచ్చారు, గత 45 సంవత్సరాలుగా మెదక్లో విజయ డైరీ తన సేవలు అందిస్తుందని హఫీజ్ మొల్సబ్ అన్నారు, బిఆర్ఎస్ నాయకులకు అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారని ఆయన మండిపడ్డారు, రాబోయే రోజుల్లో దీన్ని అభివృద్ధి పథకంలో నడిపిస్తామని, ఇంకా పాల ఉత్పత్తి కేంద్రాలను పెంచి పాల కేంద్రాల కేఫుల్ పెడతామని, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో,హఫీజ్ మొల్సబ్ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ మెదక్, మ్యాకల రవి మాజీ కౌన్సిలర్, మహేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు అశోక్ రెడ్డి, ముజీబ్, దేవులా, గాడి రమేష్ పాల్గొన్నారు.



# కాలువ నందు జారి పడిన ప్రజలకు తనను తాను రక్షించుకోవడానికి తాళ్లను ఏర్పాటు చేసిన హాలియా సి ఐ, ఎస్సై

(నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జులై:30 నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా ఎడమ కాలువ యందు.. హలియసీఐ,ఎస్సై,ఆదేశాల మేరకు ఎడమ కాలువ యందు.ప్రమాదవశాత్తు ఎవరు కాలు జారిపడిన. అనుకోకుండా ఏప్రమాదం జరిగినా. తనను తాను రక్షించుకోవడం కోసం..కాలువపై ప్లాస్టిక్ డబ్బాలతో మరియు డిప్ పైపులతోఅవతలికి ఇవతలకి భారీగా కట్టినటువంటి. (ఆపదమిత్ర జిమ్ శివ. ఆపదమిత్ర .మామిడి లక్ష్మణ్. ఆపదమిత్ర తారి అశోక్‌కుమార్ పాల్గొనడం జరిగింది..



# నర్సాపూర్ మున్సిపాలిటీలో రాజీ రెడ్డి పర్యటన

ప్రజా గొంతుక//నర్సాపూర్ జులై30// నర్సాపూర్ పట్టణ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చేపట్టిన నమస్తే నర్సాపూర్ కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజీ రెడ్డి బుధవారం ఆయా వార్డులలో పర్యటించారు.నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1,2,వార్డులలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులను ఆదేశించారు.అంతే కాకుండా ఆయా వార్డులలో జరుగుతున్న



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు.పనుల నాణ్యతపై అధికారులతో చర్చించి ఇంకా పనులు వేగవంతం చేయాలని అధికారులకు తెలిపారు.నమస్తే నర్సాపూర్ కార్యక్రమం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గుప్త,లలిత నర్సింగ్ నాయక్,రిజ్వాయన్, హబీబ్ ఖాన్,నగేష్,శ్రీశైలం యాదవ్,మల్లేష్,నరేందర్ రెడ్డి,మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# స్థానిక సంస్థల బలోపేతమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం: టీపీసీసీ ఉపాధ్యక్షుడు డా. చిక్కుడు వంశీకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్‌కర్నూల్ :- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పంచాయతీరాజ్ వ్యవస్థలను బలోపేతం చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ ఆర్.జి.పి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా డా. వంశీకృష్ణ మాట్లాడుతూ, "గ్రామీణాభివృద్ధికి పంచాయతీరాజ్ వ్యవస్థ అత్యంత కీలకం. గ్రామస్థాయిలో అభివృద్ధిని సాధించాలంటే స్థానిక సంస్థల బలోపేతం తప్పనిసరి. రిజర్వేషన్ల పెంపుతో పాటు స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలనే దిశగా కార్యకర్తలు పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. అధ్యక్షత వహించిన చత్రు నాయక్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల బలోపేతానికి రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకు పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్ఠంగా ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో ఆర్.జి.పి.ఆర్.ఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ కిరణ్, శాసనమండలి సభ్యుడు కుచుకుల్లా దామోదర్ రెడ్డి జిల్లా నలుమూలల నుండి వచ్చిన నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.




# వందన హాస్పిటల్ మార్చబడింది

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణం నందు గల వందన హాస్పిటల్ "మధిర విజయవాడ రోడ్డు లోని ఇండియన్ ఆయిల్ బంక్ వెనక గల నూతన భవనం లోకి మార్చబడింది. కావున మధిర మరియు పరిసర ప్రాంత ప్రజలు గమనించగలరు

ఇట్లు:
డాక్టర్: కనకపూడి.అనిల్ కుమార్

# నర్సాపూర్ మండలంలో గులాబీ జెండా ఎగుర వేస్తాం

బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకుడు రాజు ప్రజా గొంతుక//నర్సాపూర్ జులై30//రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సాపూర్ మండలం లో గులాబీ జెండా ఎగుర వేస్తాం అని బి ఆర్ ఎస్ మండల నాయకుడు రాజు అన్నారు. బుధవారం నాడు ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని సర్పన్, ఎంపీటీసీ , జడ్పీటీసీ స్థానాలను బి ఆర్ ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తంచేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెల లు గఢచినప్పటికి



అభివృద్ధి మాత్రం శూన్యం అన్నారు.ఆరు గ్యారంటీ ల పేరిట అమాయక ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు.,రైతు రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటికీ పూర్తిస్థాయి లో రుణ మాపీ చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రైతు భరోసా పడని వారికి రైతు భరోసా వచ్చే విధంగా చూడాలని,అదేవిధంగా రుణ మాఫీ కానివారికి మా పీ చేయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ పై ప్రజలకు నమ్మకం పోయిందని రానున్న కాలం కే సి ఆర్ దే కాబట్టి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సాపూర్ మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ గులాబీ జండా ఎగుర వేస్తాం అని అన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోఅన్నదానం

ప్రజా గొంతుక//నర్సాపూర్ జులై 30// లయన్స్ క్లబ్ ఆఫ్ నర్సాపూర్ స్నేహ బంధు ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ ఘట్టమనేని బాబురావు లయన్స్ ఇంటీర్ నేషనల్ డైరెక్టర్




జన్మదినం సందర్భంగా క్లబ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండు వద్ద,అదేవిధంగా ఓల్డ్ఏజ్ హెూమ్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ నరసింహ రెడ్డి,లయన్ శ్రీనివాస్,జైపాల్,నలగండ్ల అశోక్ కుమార్,క్లబ్ కార్యదర్శి వెంకట స్వామి,తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామంలో ఇందిరమ్మ గృహాలకు శంకుస్థాపనలు చేయించిన మధిర నియోజకవర్గంఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు ఈ సందర్భంగా రామకోటేశ్వరరావు మాట్లాడుతూ వీలైనంత



త్వరగా నిర్మాణాలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జనప్రియ కుమార్ యూత్ కాంగ్రెస్ మండల నాయకులు చింతకాయల సతీష్ తూటికుంట్ల గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు సురేష్ గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 31 జులై2025

# దేశ భవిష్యత్ నిర్మాణంలో విద్యార్థుల పాత్రకీలకమైనది

విద్యార్థులకు మానసిక ఉల్లాసం ఎంత ముఖ్యమో శారీరక ఉల్లాసం కూడా అంతే ముఖ్యం ప్రతిరోజు 30 నిమిషాల పాటు ఆటలాడాలి శ్రీ త్రీవిక్రమానందాచార్యులు ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్







సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం పరిధిలోగల ఎండిఆర్ హైస్కూల్ నందు బుధవారం విద్యార్థుల మానసిక వికాసానికి మోటివేషనల్ క్లాసెస్ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో భాగంగా గురువు శ్రీ త్రీవిక్రమానందాచార్యులు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు దేశ భవిష్యత్ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకమైనదన్నారు విద్యార్థులు గురువులను గౌరవించాలని తల్లిదండ్రుల పట్ల ప్రేమ భావాలను కలిగి ఉండాలని అటువంటప్పుడు మాత్రమే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యను అభ్యసించేటప్పుడు పూర్తి ఏకాగ్రతతో అభ్యసించాలన్నారు విద్యార్థులకు మానసిక ఉల్లాసం ఎంత ముఖ్యమో శారీరక ఉల్లాసం కూడా అంతే ముఖ్యమని దాని కొరకు ప్రతిరోజు 30 నిమిషాల పాటు ఆటలాడాలన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు విదేశాల్లో స్థిరపడాలని తల్లిదండ్రులను కుటుంబాన్ని దేశాన్ని వదిలేసి వెళ్లిపోతున్నారని అలాకాకుండా మన చదువు దేశానికి తల్లిదండ్రులకి సమాజానికి ఉపయోగపడాలన్నారు ఇట్టి కార్యక్రమంలో ఎండిఆర్ విద్యా సంస్థ చైర్మన్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి జీవితాన్ని నిర్మించుకోవాలన్నారు ఇట్టి కార్యక్రమంలో ఎం డి ఆర్ విద్యాసంస్థ ప్రిన్సిపల్ నలబోలు భూపాల్ రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పుడు కష్టపడితే జీవితం మొత్తం ఆనందంగా గడపవచ్చును తల్లిదండ్రులు బాగా చూసుకోవచ్చు అని అన్నారు. ఇట్టి కార్యక్రమం ఏవో నర్సిరెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# గ్రామ సమస్యలపై సిపిఎం సర్వే

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాలలోని



సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు సర్వే నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచిలి వంశీకృష్ణ జడ్. వీరభద్రపురం గ్రామాన్ని సందర్శించి గ్రామంలోని సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్ వీరభద్రపురం, కొమరం వారి గుంపు మధ్యనున్న రహదారిని తక్షణమే బాగు చేయాలని సంబంధిత శాఖ అధికారులను డిమాండ్ చేశారు. ఈ రహదారి మరమ్మతులకు గురై పూర్తి గా బురదమయం కావడంతో గ్రామాల్లోని రైతులతో పాటు జడ్ వీరభద్రపురం పాఠశాలలో చదువుకునే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఈ రోడ్డుకి ఒక కల్వర్టు రెండు తూరలు అవసరం అవుతాయని వెంటనే వాటిని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. మిషన్ భగీరథ నీరు సుమారుగా 90 ఇల్లు న్న గ్రామంలో15 ఇళ్లకు మాత్రమే నీరు వస్తుందని మిగతా వాటికి తక్షణమే మిషన్ భగీరథ నీరు అందే ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అట్లాగే స్కూల్ దగ్గర బోరు, తెల్లం భీమయ్య ఇంటి దగ్గర ఉన్న బోరు పాడైపోవడంతో బోరులు లేక మిషన్ భగీరథ నీరు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు అని తక్షణం ఆ బోర్లు బాగు చేయించాలని కోరారు. అంగన్వాడి స్కూల్ బిల్డింగ్ కి కాంపౌండ్ కి మధ్యలో ఉన్న స్థలం లో గ్రావెల్ నింపకపోతే వర్షపు నీరు నిలవండి పిల్లలు అంగన్వాడి కెళ్లే దానికి ఇబ్బంది పడే పరిస్థితి ఉందని ఆయన అన్నారు. ఎంపీపీ స్కూల్ ముందు చెత్త డంపింగ్ యార్డ్ పెట్టారని దీన్ని ప్రతిరోజు క్లీన్ చేయకపోవడం వల్ల అక్కడ చదువుకునే పిల్లలకి ఆరోగ్యం పాడయ్యే అవకాశం ఉందని పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి అక్కడ చెత్త లేకుండా చూడాలని ఆయన కోరారు. నెల రోజులుగా గ్రామంలో వీధిలైట్లు వెలగక ఇబ్బంది పడుతున్నారని చిన్న ఫీజ్ వేస్తే ఆ సమస్య తొలగుతుందని వెంటనే ఆ ఫీజ్ వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాఖ కార్యదర్శి, పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొమరం చంటి, సోయం వెంకటేశ్వరావు, కొమరం పెంటయ్యా, కొమరం చిట్టిబాబు, శ్రీను, నవీన్, పవన్ కుమార్, లక్ష్మీనరసు, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గాం మండలం ఎల్లంపల్లి కేజీబీవీ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం కేజీబీవి అభివృద్ధి పనులను







పటిష్ఠంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అంతర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేజీబీవీ లోని డార్మెంటరీ, బాలికల టాయిలెట్స్, కిచెన్ రూమ్ తరగతి గదులను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,,కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కేజీబీవీ లో డ్రైనేజీ లైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పిస్తే నిధులు మంజూరు చేస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. కేజీబీవీ కు రెండు వైపులా హై మాస్ లైట్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పి.ఆర్. డీఈ అప్పల్ నాయుడు, ఏఈ రాజ్ కుమార్, కేజీబీవీ ఎస్. ఓ. కల్పన, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

ఎస్టీ హాస్టల్ ను సందర్శించిన డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మీసాల వీరబాబు.

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డివైఎఫ్ఐ) హుజూర్ నగర్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎస్టీ బాలురు హాస్టల్‌ను సందర్శించి హాస్టల్‌లోని విద్యార్థుల స్థితిగతులను సమీక్షించి, వారికి ఎదురవుతున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మీసాల వీరబాబు మాట్లాడుతూ హాస్టల్‌లో ఉన్న వసతుల పరిస్థితి, ఆహార నాణ్యత, పారిశుద్ధ్యం, అధ్యయన వాతావరణం వంటి అంశాలపై చర్చించారు. అదేవిధంగా విద్యార్థుల అభ్యున్నతే దేశ భవిష్యత్తు. హాస్టల్‌లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఇందిరాల నరేష్ పట్టణ కమిటీ సభ్యులు శంకర్, కృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.



# చండూర్ ఆర్డీవో శ్రీదేవికి మలిగిరెడ్డి మాధవరెడ్డి సుశీలమ్మ ఫిర్యాదు....

ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ: మర్రిగూడ మండల కేంద్రంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు మలిగిరెడ్డి మాధవరెడ్డి సుశీలమ్మ పెద్ద కుమారుడు పై చండూరు ఆర్డీవో శ్రీదేవికి ఫిర్యాదు చేశారు. ఆస్తి కోసం వేధిస్తున్నాడని ఇల్లు కూల్చడానికి ప్రయత్నిస్తున్నాడని, ప్రతి పంటను పాడు చేశాడని వారు ఆరోపించారు సిటిజన్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని చండూర్ ఆర్డీవో శ్రీదేవి తెలిపారు.

# సిద్ధార్థ డిగ్రీ కాలేజ్ జాబ్ మేళా కార్యక్రమం . – నర్సంపేట.



వరంగల్ జిల్లా రూరల్ : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 30 జులై 2025.ప్రియమైన విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయునది ఏమనగా,31 జూలై 2025 గురువారం ఉదయం మన సిద్ధార్థ డిగ్రీ %ఆ% పీజీ కాలేజ్ నర్సంపేట నందు జాబ్ మేళ నిర్వహిస్తున్నాము. కావున విద్యార్థులు ఈ అవకాశమును సద్వినియోగపరుచుకోగలరని ఆశిస్తున్నాము .మరింత సమాచారం కొరకు 9959960784 నెంబర్ కు సంప్రదించగలరు.

# షాపుల కిరాయినిహై స్కూల్ కి ఇవ్వాలి. జే.గణేష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి




కొత్తగూడెం జిల్లా ఇల్లందు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మెయిన్ రోడ్డు హైస్కూల్ స్థలంలో నిర్మించిననాటి మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ అధికారులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. ఇల్లందు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్ రోడ్ హై స్కూల్) స్థలంలో నిర్మించిన షాపుల కిరాయిని పాఠశాలకి ఇవ్వాలని, అదేవిధంగా షాపుల నిర్మాణ ప్రారంభంలో ఇల్లందు మున్సిపల్ అధికారులు మరియు నాటి చైర్మన్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ ఈరోజు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఆధ్వర్యంలో ఇల్లందు మున్సిపల్ మేనేజర్ కు ఇల్లందు మండల విద్యాశాఖ అధికారి (ఎం.ఇ.ఓ) లకు కి వినతి పత్రంఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పి.డి.ఎస్.యూ ప్రధాన కార్యదర్శి జే గణేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హరితహారం పేరుతో ప్రభుత్వ పాఠశాల స్థలాలలో మొక్కలు నాటగా, ఇల్లందు పట్టణ నడి ఒడ్డున గల ఎంతో చరిత్ర కల్గిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్ రోడ్ హై స్కూల్) స్థలాన్ని పట్టణ అభివృద్ధి పేరుతో పాఠశాల స్థలంలో షాపులను నిర్మించారు. షాపుల నిర్మాణ ప్రారంభ దశలో విద్యార్థులు,విద్యార్థి సంఘాలు పాఠశాల స్థలం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందని, పాఠశాల స్థలంలో విద్యాశాఖ కాకుండా ఇతర ఏ శాఖలు కూడా ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు అని పాఠశాల స్థలాన్ని పాఠశాల కోసమే వినియోగించుకోవాలని వినతులు, ఆందోళనలు చేపట్టడం జరిగింది. ఇ విషయమై పాఠశాల పూర్వ విద్యార్థులు కూడా స్పందించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ క్రమంలో నాటి మున్సిపల్ చైర్మన్ అధికారులు పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆ స్థలంలో నిర్మించిన షాపుల ద్వారా వచ్చే కిరాయిని పాఠశాల అభివృద్ధికి కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ షాపులు ప్రారంభమై మూడు సంవత్సరాలు కావస్తున్న నేటికీ అణా పైసా పాఠశాల అభివృద్ధికి కేటాయించలేదు. కొన్ని షాపులు నిరుపయోగంగానే ఉన్నాయి. కావున తక్షణం మూడు సంవత్సరాల కిరాయితోపాటు ఇకనుంచి ఆ షాపుల కిరాయిలను పాఠశాలకే ఇవ్వాలని తెలియజేస్తున్నట్లు, పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నట్లు లేని పక్షంలో ఆందోళన చేపడుతాం వారు తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా నాయకుడు వి.విజయ్,%వా%.సంతోష్. యు.సాయి.పి.శ్రీసంజయ్.బి.చరణ్ బి.ప్రేమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి భూమి.

హాజరైన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 30 :మెదక్ జిల్లా.హత్నూర మండలం కాసాల గ్రామంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్.మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్,హత్నూర మండల అధ్యక్షులు క్రిష్ణ, హత్నూర మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యం మాజీ ఎంపిటిసిలు అశోక్,భాస్కర్, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, దాడిగా నరేష్, నర్సాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ యాదవ్, శ్రీకాంత్,వెంకటేష్, మణిదీప్,ప్రసాద్,నాయకులు,ఆలయ కమిటీ సభ్యుల తో పాటు వేద పండితులు, భక్తులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనారు.

# నూతన అన్ లైన్ సర్వీస్ సెంటర్ ప్రారంభోత్సవం



(నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జులై: 30నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరిసాగర్ మండల కేంద్రంలో ధన్ సింగ్ తండ కి చెందిన మెగవత్ ముని నాయక్ యొక్క నూతన అన్ లైన్ సర్వీస్ సెంటర్ శివపార్వతి ఆన్ లైన్ మరియు గ్రాఫిక్స్ ను ప్రారంభోత్సవం చేసిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హై కోర్ట్ న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ మరియు తిరుమలగిరి సాగర్ ఎస్ ఐ వీరశేఖర్ ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి వైపు రాణించాలని దీని ద్వారా వారికి ఉపాధి లభించడం మేకాక మరి కొంత మంది యువత కి ఉపాధి చూపించోచ్చు అని అన్నారు అదే విధంగా ఎస్ వీర శేఖర్ మాట్లాడుతూ వినియోగాదారులకు నాణ్యమైన సర్వీసెస్ అందించి మంచి వృద్ధిని సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు జటవత్ లాలు నాయక్, గొర్రెలకాపారుల సంఘం అధ్యక్షులు మన్నెం శ్రీనువాస్ యాదవ్, యువ నాయకులు మెగావత్ నాని నాయక్, తెప్పలమడుగు మాజీ ఉప సర్పంచ్ పల్లెబోయిన నాగరాజు యాదవ్, సీనియర్ నాయకులు బిల్లు నాయక్, జవహర్ నాయక్, యోగ గురువు, మన్నెం కోటి,మేకల శివ యాదవ్,శేఖర్ గౌడ్, పులి నరేష్, బొమ్మిశెట్టి రామలింగయ్య, వల్లందాస్ సైదులు గౌడ్, పోలేపల్లి, శంకర్, రంగుడ్ల శంకర్ నాయక్ పెద్దలు మరియి యువత తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె





ప్రజా గొంతుక జూలై 30 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి అశ్వారావుపేట:అశ్వరావుపేట మండలంలో విస్తృత పర్యటించిన అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.ముందుగా మామిళ్ళవారిగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల ఆర్థిక చేయూతతో నెలకొల్పబడిన పాఠశాల గ్రంథాలయాన్ని ప్రారంభించి ఉపాధ్యాయులను అభినందించారు.స్థానిక గ్రామస్తులను విద్యావంతులను ఉద్యోగులను ఎమ్మెల్యే ప్రతిష్టాత్మకంగా విద్యాభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన నేను సైతం విద్యాభివృద్ధికి చేయూత కార్యక్రమంలో భాగస్వామ్యమై వారి వారి సొంత గ్రామాలలో ఉన్న పాఠశాలల అభివృద్ధి విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేసే కార్యక్రమాలకు చేయూతనివ్వాలన్నారు.అనంతరం కొండతోగు మారుమూల గిరిజన గ్రామాన్ని సందర్శించి నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్ మరియు డిడి మణమ్మ,ఎంపీడీవో అప్పారావు,ఎంఈఓ ప్రసాద్ రావు ఉన్నత అధికారులతో కలిసి ప్రారంభించారు.మండల కేంద్రంలో గల రైతు వేదిక నందు ఆకాంక్ష మేళ వోకల్ ఫర్ లోకల్ ఆకాంక్షిత జిల్లా కార్యక్రమం స్వయం సహాయక సంఘం మహిళలచే తయారు చేయబడిన ఉత్పత్తుల ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ప్రభుత్వ క్యాంపు కార్యాలయం నందు మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల హక్కు పట్టాలను లబ్ధిదారులకు అందించారు శ్రీ శ్రీ కళ్యాణ మండపం నందు కలకోటి వారి నిత్చయ తాంబూలాల వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.పేరాయిగూడెం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన నార్లపాటి సూరిబాబు.భౌతిక కాయాన్ని సందర్శించి ఘననివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు,జూపల్లి రమేష్,సుంకవల్లి వీరభద్ర రావు,సూరనేని ఫణి,వేల్పుల సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శివగంగా రాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజ

## లో పాల్గొన్న కేఎల్ఆర్ భాస్కర్ రెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం శ్రావణమాసం సందర్భంగా శ్రీ శివగంగా రాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం దేప భాస్కర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు...



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 30 జులై 2025.చెన్నారావుపేట మండలం జోజిపేట గ్రామ మాజీ సర్పంచ్ అంద్ర బాలజోజీ, విజయ రాణి గార్ల కుమారుడు అరవింద్ చౌదరి, అమృత చౌదరి ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై , వారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,క్లస్టర్ బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఉసిరిక పల్లిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జులై 30: మెదక్ జిల్లా. శివంపేట మండలం, ఉసిరిక పల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారు. అలాగే సీతారాం తండాలో బంజారా సోదరుల తీజ్ పండగ కార్యక్రమాని విజయవంతం చేయగలరని మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరు కావాలని రాజా రమణా గౌడ్ కోరుతున్నారు.

# ప్రజల వద్దకు కాంగ్రెస్..



ప్రజా చైతన్యం అభివృద్ధికి నాంది : జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 30 (ప్రజాగొంతుక) : టిపిసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పాదయాత్ర శ్రమదానంలో భాగంగా నేడు మధ్యాహ్నం 2.00 గంటలకు ఖానామెట్ కార్యాలయం నుండి కదలి వెళదామని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా పరిగి నియోజకవర్గం నుండి ప్రారంభం కానున్న కాంగ్రెస్ పాదయాత్ర తెలంగాణలో కొత్త చైతన్యం కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ కుటుంబ సభ్యులు ప్రతిఒక్కరు పాల్గొనాలని ఆయన కోరారు.



# మండల అధ్యక్షునికి సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి నూతనంగా నియమించబడిన దుగ్గొండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చుక్క రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తొగర్రాయి మాజీ సర్పంచ్ బండి రాజమల్లు మరియు తొగర్రాయి గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బుసాని రాజు గారలు కలిసి శాల్వా తో సత్కారించి శుభాకాంక్షలు తెలియజేశారు




# డిగ్రీలో చేరగోరే విద్యార్థినీ, విద్యార్థులకు చివరి అవకాశం

గుండెబోయిన జానయ్య యాదవ్,అకడమిక్ డైరెక్టర్ సిద్ధార్థ డిగ్రీ %డ% పీజీ కళాశాల నల్గొండ, సెల్ నం:9989140721(నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జులై:30డిగ్రీలో చేరదలచిన విద్యార్థినీ, విద్యార్థులకు చివరి అవకాశం 31.07.2025 రోజున నల్లగొండ పట్టణంలో 32 సంవత్సరాల నుండి,బస్ స్టాండ్ కు అతి సమీపంలో నడుపబడుచున్న సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాల,నటరాజ్ థియేటర్ దగ్గర,డాక్టర్స్ కాలనీ, నల్లగొండ (కళాశాల కోడ్:4022) నందు బిఎస్సీ,బీకాం, బిబిఎ, బి ఏ(ఇంగ్లీష్ మీడియం/తెలుగు మీడియం) కోర్సులలో చేరదలచుకున్న విద్యార్థినీ విద్యార్థులకు ఎటువంటి డెవలప్మెంట్ ఫీజులు లేకుండా కేవలం ఫీజు రీయింబర్స్మెంట్ (ఆర్ టి ఎఫ్ స్కాలర్షిప్స్) తోనే కోర్సు చేసే అవకాశాన్ని కల్పిస్తున్నాము. స్పెషల్ ఫేస్ దోస్త్ ద్వారా మా సిద్ధార్థ డిగ్రీ%డ%పీజీ కళాశాలను మొదటి ఆప్షన్ గా ఎంచుకొని ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకోగలరని మనవి.నోట్: మా కళాశాలకు సర్టిఫికెట్స్ ద్వారా సంప్రదించినట్లయితే (దోస్త్) రిజిస్ట్రేషన్ ఫ్రీగా చేయబడును,



# బీఆర్ఎస్ తోనే గ్రామాల అభివృద్ధి-కోటిరెడ్డి..

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడ్, బీఆర్ఎస్తోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. బుదవారము మండలంలో సిడిపి నిధులు 12 లక్షలతో ఎర్పాటు చేసిన 12 హైమాక్స్ లైట్లు ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాలకు మౌళిక వసతులు కల్పించారని, ప్రతి గ్రామ పంచాయితీకి ఒక ట్రాక్టర్, జనభా ప్రాతిపాధికన మల్టీ పర్పస్ వర్కర్లను నియమించడం జరిగిందని అన్నారు. తద్వారానే గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ట్రాక్టర్ల మెయింటనెస్ కూడా ఇవ్వలేకపోతుందని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందుతేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాశం గోపాల రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులవంచ తిరుపతి రావు, నాయకులు అయితేగోని కృష్ణ గౌడ్,కూనూరు సైదిరెడ్డి, చల్ల కోటేష యాదవ్, వేముల యాదయ్య, తేలుకుంట్ల కుర్మాల్ రెడ్డి, వడిత్య నాగరాజు నాయక్, మోపూరి మురళి చారి,దోటి గణేష్,పురుషోత్తం, కుంటిగొర్ల లింగయ్య యాదవ్, శ్రీను,షేక్ అమీర్,అనిల్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# పేదవర్గాలకు ఎర్రజెండానే అండా

నిబద్ధతతో పనిచేసేది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలే ప్రజా గొంతుక న్యూస్ జూలై 30 /భద్రాద్రి కొత్తగూడెం : పేదవర్గాలకు ఎర్ర జెండానే భరోసా అని, వారికి ఏ కష్టమొచ్చినా ఆదుకునేది సిపిఐనేనని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని గాజులరాజం బస్తి, లక్ష్మీదేవిపల్లికి చెందిన 30 మంది యువకులు బుధవారం సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. దీటి రాజా శ్రీనివాస్, మోడెం మోహన్ రావు, ఎండి అబ్దుల్ రహమాన్, హేమంత్ తదితరుల నాయకత్వంలో పార్టీలో చేరిన యువకులకు ఎర్ర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేసేది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలేనన్నారు. ప్రజలకు అందిస్తున్న సేవల ఫలితంగానే కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి రోజురోజుకు జనాదరణ పెరుగుతోందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని కృషితో నియోజకవర్గంలో అభివృద్ధి శరవేగంగా సాగుతోందని, ప్రజలకు కావాల్సిన మౌలిక అవసరాలను గుర్తించి పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, పట్టణ నాయకులు ఎండి యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, బత్తుల సురేష్, గడ్డం ప్రభాకర్, గడ్డం సతీష్ బాబు, పల్నాటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 31 జులై2025

# మర్రిగూడ పోలీస్ స్టేషన్ ఆకస్మిత తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ... శరత్ చంద్ర పవార్ ఐపీఎస్




నల్గొండ జిల్లా ప్రతినిధి: షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్ జూలై :30కేసుల దర్యాప్తు విషయంలో సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలి..శాంతి భద్రతల పరిరక్షణకు అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలు అందుబాటులో ఉంటూ పని చేయాలి

దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలో మర్రిగూడ పోలీస్ స్టేషన్ ఆకస్మిత తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలు,స్థితిగతులు గురించి యస్.ఐ ను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్ర విచారణ చేపట్టి చట్టప్రకారం శిక్ష పడే విధంగా కృషి చేయాలని అన్నారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నేర నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోల్ట్ , పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు,ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది పని చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి,అక్రమ ఇసుక రవాణా, పిడియస్ రైస్ అక్రమ రవాణా,జూదం లాంటి వాటిపై ఉక్కుపాదం మోపాలని , పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ కి వచ్చిన పిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్.ఐ ని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక ఐపీఎస్,ఎస్.ఐ కృష్ణా రెడ్డి మరియు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలం, గోపాల్ నగర్ గ్రామంలో శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ ఆధ్వరంలో లబ్ధిదారుడు ఇంటికి ముగ్గు పోయగా కొబ్బరికాయలు కొట్టి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో భాగంగా పేద ప్రజలకు అండగా నిలిచి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరి కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం అయింది ప్రతి గ్రామంలో పేద ప్రజలు ఏ మతమైన, ఏ పార్టీ అయినా అర్హులైనా ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేసిన ఘన చరిత్ర ప్రజా ప్రభుత్వంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పస్తం పోచయ్య, గంగర బోయిన ఐలయ్య ,జనార్దన్, నాగభూషణం, ఎద్దు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే




ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రిపోర్టర్ అనిల్ కుమార్ మండలంలోని రామాజీపేట గ్రామంలోని పలు వీధుల్లో అంతర్గత రోడ్లు చినుకు పడితే చాలు బురదమయంగా మారుతున్నాయి నిలిచిన నీటిలో దోమలు ఈగలు స్వైర్య విహారం చేస్తున్నాయని వీటితో గ్రామస్తులు విషజ్వరాలు రోగాల బారిన పడే అవకాశం ఉందని అంటున్నారు గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు వీధుల గుండా వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే రైతులు కూలీలు ఇబ్బందుల కు గురవుతున్నారు గ్రామం నుండి వివిధ అవసరాల కొరకు మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిని పైపులైన్లు ఇంటి నిర్మాణాల కొరకు రోడ్డును దవ్వడంతో వాటిని తప్పించే క్రమంలో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు అనారోగ్యంతో ఉన్నవారు బాలింతలు ఈ రోడ్డుపై ప్రయాణం అంటేనే అసహనం వ్యక్తం చేస్తున్నారు గ్రామంలో ప్రత్యేక అధికారి పాలనలో నిధులు లేక అభివృద్ధికి నోచుకోవడం లేదు గ్రామాల అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి వారధిగా ఉండే గ్రామ సర్పంచ్ లేకపోవడంతో ప్రజల సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితుల్లో ప్రజలు నిరాశలో ఉన్నారు



దీనిపై అధికారులు స్పందించి సమస్యలకు పరిష్కారం చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు వివిధ అవసరాల నిమిత్తం ఈ రోడ్డుపై ప్రయాణం చేయడంతో ఈ రోడ్డుపై వున్న గుంతలతో తీవ్ర నడుము నొప్పితో బాధపడుతున్నాను

## చిలివేరి జల గ్రామస్తురాలు



మాకు డ్రైనేజీ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో మట్టి రోడ్డుపై నీరు నిలిచి నడవ రాకపోవడంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారు

## మర్రి తిరుపతి గ్రామస్తుడు



# ఇందిరమ్మ ఇండ్లతో పేదోడి గుండెల్లో సంతోషం...

కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కోడూరు మహాత్మ చారి.

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం తమ జీవితంలో ఇల్లు కట్టలేకపోయినామనె బాధ ఉండేదని ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కలను నిజం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పది కాలాలపాటు చల్లగా ఉండాలని బచ్చన్నపేట మండలం కేంద్రంలోని ఇందిరమ్మ ఇల్లు మంజూరైన మహిళలు అల్వాల అరుణ శివయ్య, అల్వాల కళ్యాణి మహేందర్, ఆల్వాల సంధ్యా దేవేందర్లకు సాంక్షన్ అయిన ఇందిరమ్మ ఇల్లుకు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కోడూరు మహాత్మ చారి, భూమి పూజ చేసి కొబ్బరికాయలు కొట్టి ముగ్గు పోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూపిస్తూ గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొల్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి . జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల తరఫున పార్టీ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు . ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, ఈవో అనిల్ రాజు , అశోక్, దేవరకొండ రమేష్,అల్వాల గాలయ్య, అల్వాల బిక్షపతి, అల్వాల నర్సింగరావు, ఉపలయ్య, పైసా బిక్షపతి, రాములు, అల్వాల రాజు, బాలరాజు,తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మూరి ఆశీర్వాదంతో ముందుకు.. ఘనంగా జననేత జన్మదిన వేడుకలు





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు జంగిటి విద్యనాథ్ జన్మదినోత్సవం సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షులు జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప రెడ్డి , రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు. కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి నీ హైదరాబాదు లోని వారి నివాసం లో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువకులు,కార్యకర్తలు, మహిళ నాయకురాల ఆధ్వర్యంలో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ప్రధాన అనుచరుడు ,కాంగ్రెస్ పార్టీ జననేత, సామాజికవేత్త, మండల సీనియర్ నాయకుడు జంగిటి విద్యనాథ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అభిమానులు శాలువలతో సన్మానించి, పుష్పగుచ్చం అందించి టపాసులు పేల్చి అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మురి ప్రతాప్ రెడ్డి, వారి తనయుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ఆదర్శంగా తీసుకొని మండలంలో ప్రతి గ్రామంలో కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రారంభించిన పథకాలు పేద ప్రజలకు నేరుగా అందే విధంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు కృషి చేస్తానని తెలియజేశారు. తనపై అభిమానంతో శుభాకాంక్షలు తెలియజేసిన అభిమానులకు కార్యకర్తలకు నాయకులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మీ అభిమానంతో కొమ్మూరి ప్రతాపరెడ్డి దీవెనలతో ముందుకు వెళ్తానని తెలియజేశా రు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య , గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి,గాలి కృష్ణ, మాజీ సర్పంచ్ గిద్దల రమేష్,పిన్నింటి నారాయణరెడ్డి, గుర్రపు బాలరాజు, దిడిగా రమేష్,చెరుకూరి శ్రీనివాస్, వేముల వెంకట్ గౌడ్ , వంచ వెంకటరెడ్డి,బడుకోలు శ్రీనివాస్ రెడ్డి,అరవింద్ రెడ్డి, ఎండి గౌస్, అంబాల ఆగయ్యాగౌడ్, కళ్లెం రమేష్, పస్తం పోశయ్య, సిరిపాటి రామదాస్, బచ్చన్నపేట టౌన్అధ్యక్షుడుమహాత్మాచారి,తమ్మడపల్లిఅధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్, చిన్నరామచర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్ రెడ్డి, నక్కవని గూడెం ఐలయ్య, కొన్నే సిద్ధిరాములు, లింగంపల్లి సత్తయ్య, మన్నాన్పల్లి సత్తయ్య, పడమటి కేశవాపూర్ సంతోష్ రెడ్డి,బసిరెడ్డిపల్లికనకయ్య, కేసిరెడ్డిపల్లి రమేష్ ,లక్ష్మాపూర్ చిలుక ప్రవీణ్, మండల మహిళా శాఖ అధ్యక్షురాలు ఆమ్రాజ్ భాగ్యలక్ష్మి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 23 సంవత్సరాల పానాది అది...

## పానాది భూమి విషయంలో దాడి చేయలేదు...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం వ్యవసాయ భావి వద్ద పట్టాభూమి నుండి పానాది ఇవ్వాలని కక్షతో నలుగురు వ్యక్తులు ఇంటిలోకి వెళ్లి దాడి చేసినారనే ఆరోపణల విషయం వాస్తవం కాదని ప్రశ్నించినామే తప్ప దాడి చేయలేదని, క్షేత్రస్థాయిలో పోలీసులు విచారణ చేసి న్యాయం చేయాలని బాధితులు రాసూరి ఐలయ్య వారి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశామన్నరు. బుధవారం మండలంలోని ఇటుకాలపల్లి గ్రామానికి చెందిన రాసూరి ఐలయ్య , యాదమ్మ , లావణ్య కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసిన వివరాల ప్రకారం.. ఇటకాలపల్లి గ్రామానికి చెందిన రైతు ఆత్కూరి లింగయ్య ఇంటికి వెళ్లి దాడి చేశామని ఫిర్యాదు చేసిన విషయములో తాము ఫిర్యాదు చేశామని, అతను చేసిన ఫిర్యాదు లో అంతా అవాస్తవమని, గతంలోనే పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇట్టి పానాది విషయములో విచారణ జరిపారని,మళ్లీ క్షేత్రస్థాయిలో విచారణ జరుగుతే ఎవరిది న్యాయం అనేది తేలుతుందని, తాము తప్పు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని వెల్లడించారు. మేము నారు పోసి నాటు వేసే విషయంలో పానాది లేదని అడ్డుకోవడం బాధాకరమన్నారు. అతనికి మాకు మరొక వ్యక్తికి భూమి అమ్మిన వ్యక్తి ఒక్కరేనని ఇట్టి భూమి నుండి 6 గుంటల పానాది భూమి వదిలేసారని. లింగయ్య తనకున్న 34 గుంటల పట్టాభూమి నుండి 6 గుంటల భూమి పానాదికీ భూమి ఇవ్వాల్సి ఉండగా తమకు అన్యాయం చేస్తున్నారని, ఇట్టి పానాది విషయంలో తమ దగ్గర సంబంధిత రెవిన్యూ పరంగా పూర్తి ఆధారాల పత్రాలు ఉన్నాయని క్షేత్రస్థాయిలో విచారణ చేసి మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సందర్భంగా పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు రాచూరి ఐలయ్య , యాదమ్మ రజిత , బాధిత కుటుంబ సభ్యులు వెల్లడించారు